
ఆంధ్రజ్యోతి
****
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శనివారం 5 ఏప్రిల్ 2025



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.152	225	255
సూర్యాపేట	రూ.170	240	270
నల్లగొండ	రూ.142	206	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.5 । కనిష్ఠం 23.0



జోరుగా ఐపీఎల్ బెట్టింగ్‌లు

- జోరుగా క్రికెట్ పందేలు
- మ్యాచ్‌కు ముందు నుంచే జయాపజయాలపై బెట్టింగ్‌లు
- రూ.100 నుంచి రూ.లక్షలు..
- ఆర్థికంగా నష్టపోతున్న యువకులు, అభిమానులు

క్రికెట్ అభిమానులకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ పండుగలాంటది. రెండు నెలల పాటు చిన్నా పెద్దా తేడా లేకుండా క్రికెట్ పోటీలపై అందరూ ఆసక్తి కనబరుస్తుంటారు. దీనిని ఆసరాగా చేసుకుని ముఠాలు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నాయి. మొన్నటి వరకు పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్ దందా ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు చేరుకుంది. సూర్యాపేట, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, హుజూర్‌నగర్, భువనగిరి వంటి పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ ఆన్‌లైన్, సెల్‌ఫోన్ల ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు.

వివరాలు 6లో



కూరగాయల సాగు అంతంతే



- క్రమంగా పడిపోతున్న విస్తీర్ణం
- ప్రతిపాదనలకే పరిమితమవుతున్న ప్రణాళికలు
- కొత్తగా సాగును ప్రోత్సహించని ప్రభుత్వం
- నిధుల కొరతతో దృష్టిసారించని అధికారులు
- 90శాతం బిందు సేద్యం అమలయ్యేనా?

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా క్రమంగా కూరగాయల సాగు తగ్గుతుండటంతో మార్కెట్‌లో ధరల్లో హెచ్చు తగ్గులు ఉంటున్నాయి. ఏదో రెండు కూరగాయల ధరలు తగ్గడం తప్ప, మిగతా కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రసుత్తం వేసవి కావడంతో ఉమ్మడి జిల్లాలో కూరగాయల సాగులేక ధరలు మండుతున్నాయి. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● ఆంధ్రజ్యోతి, నల్లగొండ



నల్లగొండ జిల్లా దేవరకొండలో సాగవుతున్న టమాట

ఉమ్మడి జిల్లాలో కూరగాయల సాగు తగ్గడంతో ఇతర జిల్లాల నుంచి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. దీంతో ధరలు మండుతున్నాయి. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా సరిహద్దుల్లో కూరగాయల సాగును ప్రోత్సహించాలని గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వమూ నిర్ణయించినా, ఆ తర్వాత దీన్ని పక్కన పెట్టాయి. కూరగాయల సాగు పెరిగితే హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలకు ఎగుమతి చేయవచ్చని భావించినా అది కార్యరూపం దాల్చలేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఏటా కూరగాయల సాగు తగ్గుముఖం పడుతోంది. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువు అవడంతో రైతులు కూడా కూరగాయలకు బదులు వరి, పత్తి, ఇతర పంటల సాగుకు మొగ్గుచూపుతున్నారు. ఆరేళ్ల క్రితం వరకు ఉమ్మడి జిల్లాల్లో సుమారు 42వేల ఎకరాల్లో కూరగాయలు సాగు కాగా, ప్రస్తుతం 12,392 ఎకరాలకు పడిపోయింది. ఉమ్మడి జిల్లా ప్రజల అవసరాలకు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుంటుండటంతో మిగతా 7వ పేజీలో...

ఉమ్మడి జిల్లాలో కూరగాయల సాగు.. (ఎకరాల్లో)

కూరగాయ	నల్లగొండ	యాదాద్రి	సూర్యాపేట
టమాట	1,250	1,170	1,160
దోస	1,160	990	950
బెండ	770	650	730
బీర	290	180	170
కాకర	152	142	148
చిక్కుడు	135	127	128
పాలకూర	530	680	880
మొత్తం	4,287	3,939	4,146

● సాగుకు ప్రోత్సాహం కరువు

ప్రభుత్వ సబ్సిడీతో పాటు విత్తనాలు, ఎరువులు సరఫరా చేసి ప్రోత్సహిస్తే రైతులు కూరగాయల సాగుకు ఉత్సాహం చూపేవారు. ప్రభుత్వం ప్రస్తుతం దీర్ఘకాలిక ఆదాయం వచ్చే ఆయిల్‌పాం సాగును ప్రోత్సహిస్తుండడంతో రైతులు అధికంగా వీటి సాగుకే మొగ్గుచూపుతున్నారు. మారుమూల ప్రాంతాల్లో ఏదో ఒక గ్రామంలో కొద్దిపాటి భూముల్లో మాత్రమే కూరగాయలు సాగవుతున్నాయి. అదికూడా అరకొర నీటి వసతులు ఉన్న రైతులు మాత్రమే వీటిని సాగు చేస్తుండగా, నీరు నిల్వలు పుష్కలంగా ఉన్న వారు మాత్రం వరి సాగు చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సరిహద్దులోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెద్ద మొత్తంలో కూరగాయల సాగు ప్రోత్సహిస్తామని ప్రకటించినా, ఇప్పటివరకు ప్రణాళికలు కార్యరూపం దాల్చలేదు. ఇదిలా ఉంటే 90శాతం రాయితీపై కూరగాయల నారు ఇస్తామని అధికారులు పేర్కొంటుండగా, ఈ నారును హైదరాబాద్‌లోని జీడిమెట్లకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది.

కొనుగోళ్లలో జాప్యంపై రైతుల ఆగ్రహం

● రహదారిపై రాస్తారోకో

వేములపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మిల్లర్లు సిండికేట్‌గా మారి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళనతో రోడ్డెక్కారు. మండల పరిధిలో సుమారు 18 రైస్‌మిల్లులు ఉండగా కొందరు మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, అది కూడా ధర తగ్గించారని రైతులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి నుంచే ఒక్కో మిల్లు వద్ద సుమారు 50 ధాన్యం ట్రాక్టర్లుకు పైగా నిలిచి ఉండగా మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన రైతులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, అర్ధరాత్రి నుంచే మిల్లుల వద్దకు ధాన్యం ట్రాక్టర్లతో రాగా, మిల్లర్లు సిండికేట్‌గా మారి లేనిపోని కొర్రీలు చెబుతూ ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. క్వింటా ధాన్యాన్ని రూ.2,150 నుంచి రూ.2,250కు మాత్రమే చెల్లిస్తామని చెబుతున్నారని, మరికొందరు మిల్లుల్లో ధాన్యం నిల్వలు ఉన్నాయంటూ దిగుమతి చేసుకోవడం లేదని రైతులు వాపోయారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించకుండా మిల్లులపైనే ఆధారపడుతుండడంతో వారి అవసరాన్ని మిల్లర్లు ఆసరా చేసుకొని ధర తగ్గిస్తున్నారు. కాగా, రైతుల రాస్తారోకోతో నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై సుమారు 10నిమిషాల పాటు వాహనాలు నిలిచాయి. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ పీఎన్‌డీ.ప్రసాద్, ఎస్‌ఐ డి.వెంకటేశం కసిఇ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. కొందరు మిల్లర్లు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో రాస్తారోకో విరమించారు.





రైతుల రాస్తారోకోతో రహదారిపై నిలిచిన వాహనాలు, రైతులతో మాట్లాడుతున్న సీఐ పీఎన్‌డీ.ప్రసాద్

తరలి వస్తున్న ధాన్యం, తగ్గుతున్న ధర

జిల్లాలో మూడు రోజులుగా వాతావరణ పరిస్థితులు మారడం, ఆకాశంలో మబ్బులు కమ్ముతుండటం, అక్కడక్కడ చిరు జల్లులు కురుస్తుండడంతో రైతులు ఆందోళనతో పంట నూర్పిడి చేస్తున్నారు. దీంతో రెండు రోజులుగా భారీగా ధాన్యం వస్తుండటంతో మిల్లర్లు సిండికేట్‌గా మారి ధర ఒక్కసారిగా తగ్గించి రూ.2,150 నుంచి రూ.2,300 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింట్లు, కావేరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ హెచ్ఎంటీలను తీసుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2,320 పొందలేకపోవడమే గాక, ధాన్యాన్ని మిల్లర్ల వద్ద విక్రయిస్తుండటంతో బోనస్‌ను కూడా రైతులు నష్టపోతున్నారు.

పట్టించుకోని అధికారులు

యాసంగి సీజన్ పంట నూర్పిడి ప్రారంభమై 15రోజులు గడిచినా అధికారులు మాత్రం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు మిల్లర్లను ఆశ్రయిస్తున్నారు. మిల్లర్లు సిండికేట్‌గా మారి ధరను భారీగా తగ్గించినా రెవెన్యూ, వ్యవసాయ అధికారులు మాత్రం అటువైపు చూడటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోతుంది

● నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





సమావేశంలో పాల్గొన్న కలెక్టర్(ఇన్‌సెట్‌లో) కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉత్తమ్

నల్లగొండ టౌన్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టామని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దేశ చరిత్రలోనే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందన్నారు. అలాంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ పథకంలో 80శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలు లబ్ధి పొందనున్నారని, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి విస్తృతమైన ఆదరణ లభించడం ఆనందదాయకమన్నారు. ఇప్పటికే కొన్నిజిల్లాల్లో 99శాతం మేర పూర్తి కాగా, మరికొన్ని జిల్లాల్లో పంపిణీని వేగవంతం చేస్తున్నారన్నారు. అదే సమయంలో అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, బియ్యం సరఫరాకు సరిపడా రవాణా వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇళ్లలో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతాల్లోకి తీసుకపోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని, చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. అంతేగాకుండా అర్హులైన నిరుపేదలందరికీ త్వరలోనే తెల్లరేషన్‌కార్డుల మంజూరు ఉంటుందన్నారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఇలాత్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల ఇన్‌చార్జి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు 'రాజీవ్ యువ వికాసం' వరం

● కలెక్టర్ ఇలాత్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

కనగల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగులకు వరమని, అర్హులైన ప్రతీఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలాత్రిపాఠి కోరారు. శుక్రవారం మండలంలోని జీ.ఎడవల్లి గ్రామంలో రాజీవ్ యువ వికాస పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. స్వయం ఉపాధి, రుణ సదుపాయం కోసం అర్హులైన నిరుద్యోగులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ దరఖాస్తుతోపాటు రేషన్‌కార్డు కాపీలను జతచేయాలన్నారు. రేషన్‌కార్డులేని వారు మాత్రమే కుల, ఆదాయ ధ్రువపత్రాలను అందజేయాలన్నారు. కాగా కుల, ఆదాయ పత్రాలకు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి 24గంటల వ్యవధిలో సదరు పత్రాలను అందజేయాలని తహసీల్దార్ పద్మను కలెక్టర్ ఆదేశించారు. స్వయం ఉపాధికింద రూ.50వేల నుంచి రూ.4లక్షల వరకు రుణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. అంతకుముందు నిరుద్యోగులు వ్యక్తం చేసిన పలు సందేహాలకు అధికారులు నివృత్తి చేసి తగు సూచనలు చేశారు. అనంతరం జీ.ఎడవల్లి కొత్త చెరువు అలుగును కలెక్టర్ పరిశీలించారు. అలుగు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాన్యానాయక్, మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్‌రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవయ్య, ఎంపీడీవో జయరాం, మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, ఎంపీవో సుమలత, ఆర్ఐ సుమలత, ఏపీవో సుధాకర్, కార్యదర్శి ఖాసీం, తదితరులున్నారు.

టీబీ ప్రమాదకరమైన అంటువ్యాధి

● జిల్లా టీబీ నివారణాధికారి కల్యాణ్ చక్రవర్తి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): టీబీ ప్రమాదకరమైన అంటువ్యాధి అని జిల్లా టీబీ నివారణాధికారి కల్యాణ్ చక్రవర్తి అన్నారు. టీబీ నిర్ధారణలో జాప్యం జరిగితే వ్యాధి తీవ్రత పెరిగే ప్రమాదముందన్నారు. నార్కట్‌పల్లిలోని కామినేని వైద్య విద్యాకళాశాలలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన అధునాతన ట్రూనాట్ టీబీ నిర్ధారణ యంత్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ తరహా యంత్రాలు గ్రామీణ ప్రాంతాల్లో బాధిత ప్రజలకు వ్యాధి నిర్ధారణ చేసి, సత్వర చికిత్స అందించేందుకు దోహదపడతాయన్నారు. ఈ పరికరంతో ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, సాధారణ పరీక్షలతో పోలిస్తే వేగంగా విశ్వసనీయంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ పీవీ రామ్మోహన్, ట్రూనాట్ పరికరం మెడికల్ ఆఫీసర్ సమియుద్దీన్, సిబ్బంది రవి ప్రసాద్, అజయ్, సైదులు, నవనీత, తదితరులు పాల్గొన్నారు.

గాలి ప్రయాణాలు.. గాలి చేష్టలు

● మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీ‌ష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి జగదీ‌ష్‌రెడ్డి

నల్లగొండ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులవి గాలి ప్రయాణాలు.. గాలి చేష్టలు తప్ప ప్రజలు, రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు సాయంత్రం రివ్యూలకు ఆలస్యం అవుతుందని హెలికాప్టర్ వేసుకుని గాలి ప్రయాణాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నల్లగొండ కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తలాగా వ్యవహరిస్తున్నారని, ఒక ఐఏఎస్ అధికారి ఈ విధంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ వారు ఏదైనా పనిపై వెళితే స్పందించడం లేదన్నారు. అదే విధంగా నల్లగొండ ఎస్పీకి కింది స్థాయి అధికారులపై ఏ మాత్రం నియంత్రణ లేదని, వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కేసులు పెడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో 2014కంటే ముందు ఉన్న దుర్భిక్షం మళ్లీ నెలకొందని, కాంగ్రెస్ వచ్చాక కరువు ఏర్పడిందన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం స్వర్ణయుగంగా ఉండేదని, 2017 నాటికి 40లక్షల టన్నుల ధాన్యం దేశానికి అందించిందన్నారు. ఇప్పటివరకూ రుణమాఫీ 30శాతం మాత్రమే అయిందని, రైతు భరోసాపై ప్రభుత్వం దాగుడుమూతలు ఆడుతుందన్నారు. రైతులను మిల్లర్లు, దళారులు కలిసి నట్టేట ముంచుతున్నారన్నారు. సన్న ధాన్యానికి బోనస్ భోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించే వారిపై కేసులు పెడితూ భయపెడుతున్నారన్నారు. సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, నిరంజన్‌వలీ, మందడి సైదిరెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, భువనగిరి దేవేందర్, నలగాటి ప్రసన్నరాజు, అయితగోని యాదయ్య, మారగోని గణేష్, తండు సైదులు గౌడ్, జాన్‌శాస్త్రి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవతలకొండ దేవరకొండ

● శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్



వేడుకల్లో పాల్గొన్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): దేవతలకొండగా దేవరకొండకు పేరుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండలోని మద్దెలమ్మ దేవాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన మైసమ్మతల్లి విగ్రహాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. దేవరకొండలో యాదవసంఘం ఆధ్వర్యంలో మైసమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించుకోవడం అభినందనీయమన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని, ప్రజలంతా సుఖ, సంతోషాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మైసమ్మతల్లిని మొక్కుకున్నట్లు గుత్తా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలిసి మద్దెలమ్మతల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు నల్లగాసు జాన్‌యాదవ్, నల్లగాసు విజయ్‌కుమార్, నక్క వెంకటేష్ యాదవ్, మల్లయ్య యాదవ్, సిరాజ్‌ఖాన్, డాక్టర్ వేణుధర్‌రెడ్డి, జాల నర్సింహారెడ్డి, పల్లా నర్సింహరెడ్డి, ఆలంపల్లి నర్సింహ, ప్రధాన అర్చకులు ప్రవీ‌ణ్‌కుమార్‌శర్మ, వెంకటచారి పాల్గొన్నారు. దేవరకొండ సీఐ నర్సింహులు ఆధ్వర్యంలో పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు.

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి దేవరకొండలో నూతనంగా నిర్మించిన యాదవసంఘం భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. యాదవులు ఎంతో కష్టపడి శ్రమను నమ్ముకొని అంచెలంచెలుగా ఎదిగినట్లు గుర్తు చేశారు. యాదవులు రాజకీయంగా వృద్ధిలోకి వచ్చి ఆర్థికంగా బలోపేతంకావాలన్నారు. అనంతరం యాదవసంఘం పట్టణ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో యాదవసంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, పట్టణ యాదవసంఘం అధ్యక్షుడు నల్లగాసు విజయ్ యాదవ్, నక్క వెంకటేష్‌యాదవ్, ఎల్‌వి.యాదవ్, నర్సింహయాదవ్, నేతాళ్ల వెంకటేష్, ఆలంపల్లి నర్సింహ, పల్లా నర్సింహరెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం

● సూర్యాపేట మెడికల్ కళాశాల గ్రాడ్యుయేషన్ డేలో మంత్రి ఉత్తమ్



విద్యార్థులకు పట్టా పంపిణీ చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యేలు జగదీ‌ష్‌రెడ్డి, మందుల సామేలు, వైస్‌ఛాన్స్‌లర్ నందకుమార్‌రెడ్డి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఎస్పీ నర్సింహ

భానుపురి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే సూర్యాపేట మెడికల్ కళాశాలను నెంబర్‌వన్‌గా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీకళాశాల ప్రాంగణంలో వైద్య కళాశాల 150 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 834 మందికి ఒకరు డాక్టర్ ఉన్నారని, డాక్టర్ వృత్తి పవిత్రమైందన్నారు. యువ వైద్యులు సమాజసేవ చేయాలన్నారు. సమాజంలోని పేదలకు వైద్యం అందించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం సూర్యాపేట మెడికల్ కళాశాలకు 1,000మంది కూర్చునే ఆడిటోరియం మంజూరు చేస్తామన్నారు. రెండు బస్సులను కళాశాలకు అందిస్తామన్నారు. మెడికల్ కళాశాలల కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకువస్తామన్నారు. సూర్యాపేట మెడికల్ కళాశాలను ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దుతామన్నారు.

కేసీఆర్ హయాంలోనే మంజూరు: ఎమ్మెల్యే జగదీ‌ష్‌రెడ్డి

సూర్యాపేట మెడికల్ కళాశాలను 2019లోనే అప్పటి సీఎం కేసీఆర్ మంజూరు చేశారని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి అన్నారు. అరకొర వసతులతో ఆనాడు కళాశాలను నడిపించడానికి అప్పటి జిల్లా అధికారులను సమాయత్తం చేసి ఏడాది వృథా కాకుండా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రిన్సిపాల్ విద్యార్థుల సమస్యలను అనునిత్యం తీర్చారన్నారు. ఏమైనా తమ దృష్టికి తీసుకువస్తే శాయశక్తుల పరిష్కారానికి కృషి చేశామన్నారు. కరోనా సమయంలో అద్భుతమైన సేవలు అందించడంతో జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిందన్నారు. సమాజంలో అతిగొప్ప వృత్తి వైద్యవృత్తి అన్నారు.

వైద్యవృత్తి పవిత్రమైంది : ఎమ్మెల్యే సామేలు

మానవ మనుగడలో డాక్టర్ వృత్తి పవిత్రమైందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. విద్యార్థులు చదువుల్లో మేరిట్ సాధించి డాక్టర్ సీట్లు సాధించారన్నారు. భావితరాల అభివృద్ధికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు యూనివర్శిటీ వైస్‌ఛాన్స్‌లర్ నందకిషోర్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్, ఎస్పీ నర్సింహ, కళాశాల కరస్పాండెంట్ జయలలిత, ప్రిన్సిపాల్ శారద, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మెడికల్ కళాశాల మాజీ సూపరింటెండెంట్ మురళీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పేదలకు వైద్యసేవలే లక్ష్యం



పేద విద్యార్థులకు వైద్యం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నా. పీజీ పూర్తి చేసి సొంతంగా ఆసుపత్రి పెడతా. అమ్మానాన్నల కల నెరవేర్చా. చాలా సంతోషంగా ఉంది.

హర్ష, మెడికల్ విద్యార్థి, ఆంధ్రప్రదేశ్

చాలా సంతోషంగా ఉంది



మెడికల్ సీటు సంపాదించి పట్టాను అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలని కోరిక. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పీజీ పూర్తి చేస్తా. సమాజసేవలో పవిత్రమైన వృత్తిని చేపట్టబోతున్నందుకు ఆనందంగా ఉంది.

ప్రేమ్‌కుమార్, మెడికల్ విద్యార్థి, చౌటుప్పల్

జోరుగా ఐపీఎల్ బెట్టింగ్‌లు

● ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి రోజూ బెట్టింగ్ జోరు ● ఆన్‌లైన్, సెల్‌ఫోన్లలో...
● రూ.100 నుంచి రూ.లక్షల వరకు ● పరుగులు, టాస్, వికెట్, బాల్ టు బాల్‌కు బెట్టింగ్
● బెట్టింగ్‌లలో యువకులే ఎక్కువ ● తాజాగా తుర్కపల్లిలో బెట్టింగ్ కేసులో అరెస్టులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఐపీఎల్ బెట్టింగ్‌లు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రతి రోజూ మ్యాచ్‌లు ప్రారంభమయ్యే సమయానికి యువత, విద్యార్థులు, అభిమానులు టీవీల ముందు అతుక్కుపోతున్నారు. వీరి ఆసక్తిని గమనించిన కేటుగాళ్లు బెట్టింగ్‌ల్లోకి లాగుతున్నారు. టాస్ ప్రారంభం నుంచి మొదలు బాల్ టు బాల్, పరుగులు, వికెట్లు, కొంత మంది బ్యాట్స్‌మన్‌లపై ఎన్ని పరుగులు చేస్తారన్న దానిపై కూడా బెట్టింగ్‌లు కడుతున్నారు. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బెట్టింగ్‌లకు పాల్పడుతూ యువకులు పట్టుబడ్డారు. తాజాగా యాదాద్రి-భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో పోలీసులు ఇద్దరిని పట్టుకోగా, మరో తొమ్మిది మంది పరారయ్యారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేటక్రైం)

ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) క్రికెట్ మ్యాచ్‌లంటే అందరికీ ఆసక్తి. అయితే ఉత్సాహంతో కొంతమంది గతంలో జయాపజయాలపై పందేలు కాసేవారు. కొన్నేళ్లుగా భారీ బెట్టింగ్‌లకు కారణమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నల్లగొండ, మిర్యాలగూడ, భువనగిరి, హాలియా, దేవరకొండ, నకిరేకల్ పట్టణాలతో పాటు తిరుమలగిరి, చింతలపాలెం, మఠంపల్లి, నేరేడుచర్ల, మేళ్లచెర్వు ప్రాంతాల్లోనే కాకుండా మేజర్ గ్రామపంచాయతీల్లో కూడా కొనసాగుతోంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించింది.

బెట్టింగ్ తంతు ఇలా

బెట్టింగ్ వివిధ రకాలుగా సాగుతోంది. సమూహాలుగా ఏర్పడి కొందరు, బుకీల సాయంతో మరికొందరు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ముందుగా డబ్బులు పెట్టకుండా మ్యాచ్ పూర్తి కాగానే ఎవరికి ఎంత ఇవ్వాలో లెక్క చూసుకుంటున్నారు. ఒకటికి రెండు, మూడు రెట్లుగా బెట్టింగ్‌లు పెడుతున్నారు. తక్కువగా రూ.100 నుంచి రూ.లక్షల వరకు బెట్టింగ్‌లలో పెడుతున్నారు.




టాస్ నుంచి మొదలై...

క్రికెట్‌లో బెట్టింగ్‌లు వివిధరకాలుగా ఉన్నాయి. ముఖ్యంగా టీం టాస్ గెలిచే విషయంలో మొదలవుతుంది. అదేవిధంగా ఏయే టీంలు ఎన్ని పరుగులు చేస్తాయి, ఏ టీం గెలుస్తుంది, ఏ బ్యాట్స్‌మన్ ఎన్ని పరుగులు చేస్తాడు అనే విషయాలపై బెట్టింగ్‌లు చేస్తున్నారు. ఇవేకాక ఏ బౌలర్ ఎన్ని వికెట్లు తీస్తాడు, బౌలర్ బాల్ వేసే ముందు ఆ బాల్‌కు ఎన్ని పరుగులు వస్తాయి ఈ విధంగా బెట్టింగ్‌లు నడుస్తున్నాయి.

ఆన్‌లైన్, సెల్‌ఫోన్ల ద్వారా

ఆన్‌లైన్, సెల్‌ఫోన్లలో నిర్వాహకులు బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. బెట్టింగ్ కట్టేవారిని ఆన్‌లైన్, సెల్‌ఫోన్ ద్వారా సంప్రదిస్తున్నారు. ఇతరులకు అర్థం కాకుండా కోడ్ భాషలు వినియోగిస్తున్నారు. గెలిస్తే దానికి సంబంధించిన డబ్బును ఇస్తున్నారు.



ముంబై, హైదరాబాద్ నుంచి...

క్రికెట్‌లో బెట్టింగ్‌లకు పాల్పడే వారు స్థానికంగా కాకుండా ముంబై, హైదరాబాద్‌లకు చెందిన బుకీలతో సంబంధాలు పెట్టుకుంటున్నట్లు సమాచారం. బెట్టింగ్‌లలో బుకీల ప్రవేశం జరగడంతో జిల్లాలో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారి సెల్‌ఫోన్లకు కోడ్ భాషల్లో సంకేతాలు వస్తున్నాయి. బెట్టింగ్‌లకు పాల్పడే వారి బ్యాంక్ అకౌంట్లలో నగదు నిల్వలు ముందుగా చూపించాల్సి ఉంది. దీంతో ఆన్‌లైన్, సెల్‌ఫోన్‌లలో బెట్టింగ్‌లకు బుకీలు అనుమతి ఇస్తున్నారు.

● బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు తప్పవు



జిల్లాలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు. యువత తప్పుడు మార్గాల్లో పయనించొద్దు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు. బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. బెట్టింగ్‌లతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతారు. ఎవరైనా ఎక్కడైనా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు తెలిస్తే స్థానిక పోలీసులకు, డయల్-100, పోలీస్ కంట్రోల్ రూం నెంబరు 8712686026కు సమాచారమివ్వాలి.

కొత్తపల్లి నర్సింహ, ఎస్పీ, సూర్యాపేట జిల్లా.

ఆర్థిక ఇబ్బందుల్లో యువత

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిలో ఎక్కువగా యువత ఉంటుంది. బెట్టింగ్‌లలో డబ్బులు పోగొట్టుకుని ఆర్థికంగా నష్టపోతున్నారని సమాచారం. కొంత మంది బెట్టింగ్‌లకు పాల్పడేవారు వారి బంగారు ఆభరణాలు, వాహనాలను సైతం తాకట్టు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా బెట్టింగ్ సంస్కృతితో ఎంతో మంది ఆర్థికంగా చితికిపోతున్నారు. అంతేకాక మ్యాచ్‌ల సమయంలో వారి విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. రోజు వారీగా పని చేసుకునే వారి నుంచి బడా వ్యాపారస్తుల వరకు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం.

● క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడి నల్లగొండ జిల్లాలోని మాడ్గులపల్లి మండలంలో రెండేళ్ల క్రితం ఓ యువకుడు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

● సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఓ యువకుడు బెట్టింగ్‌ల కోసం తండ్రి ఫోన్ పిన్ నెంబరుతో పాటు ఫోన్‌పే పిన్ నెంబరు తెలుసుకుని దాదాపు మూడు లక్షల వరకు బెట్టింగ్‌లకు పెట్టినట్లు సమాచారం.

● ఈ ఏడాది సూర్యాపేటలో ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లు నిర్వహిస్తూ ఆర్థికంగా నష్టపోయి చేసేది లేక ఆత్మహత్య చేసుకుంటున్నానని ఇవే నా చివరి మాటలు అని ఓ యువకుడు వారి బంధువులకు ఫోన్ చేశాడు. వెంటనే అప్రమత్తమైన బంధువులు ఆ యువకుడిని ప్రాణాలు పోకుండా కాపాడారు. తీరా ఆరాతీస్తే అప్పులు ఎక్కువకావడంతో చావే శరణ్యమని ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తెలిసింది.

● ఓ యువకుడు ప్రేమవివాహం చేసుకున్నాడు. అప్పులు ఎక్కువ కావడంతో కుటుంబంలో గొడవలు ప్రారంభమయ్యాయి. దీంతో సదరు యువకుడి భార్య ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఇలా చాలామంది బెట్టింగ్‌లకు పాల్పడి నష్టాలకు గురై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

సూర్యాపేటక్రైం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఒకరికి జైలుతో పాటు మరో ఆరుగురికి కోర్టు జరిమానా విధించినట్లు సూర్యాపేట జిల్లా సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్. సాయిరాం తెలిపారు. ఈ నెల 3వ తేదీన సూర్యాపేటలోని వివిధ ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారిని శుక్రవారం సూర్యాపేట ద్వితీయ శ్రేణి కోర్టులో న్యాయమూర్తి బీవీ రమణ ఎదుట హాజరుపరచగా, అధికమొత్తంలో మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.1500 జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా మరో ఆరుగురికి జరిమానా విధించారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

గంజాయిని తరలిస్తున్న ముగ్గురిపై కేసు

భువనగిరి రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : వాహనాలను తనిఖీ చేస్తుండగా బైకుపై గంజాయి తరలిస్తున్న ముగ్గురి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో సంతో‌ష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం భువనగిరి శివారులోని స్వర్ణగిరి కమాన్ వద్ద వాహనా తనిఖీలో భాగంగా జనగాం జిల్లాకు చెందిన బుర్రి రాజ్‌కుమార్, కుందానపు సాయి మయూర్, మరో మైనర్ బాలుడు నెంబర్ ప్లేటు లేని బైకుపై అనుమానాస్పదంగా వెళ్తుండడంతో పట్టుకున్నట్లు తెలిపారు. విచారణలో వారి 750గ్రాముల గంజాయి లభించిందని, వారి నుంచి మూడు సెల్‌ఫోన్లు, బైకును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మైనర్‌ను వ్యక్తిగత పూచీకత్తపై విడుదల చేసి మరో ఇద్దరిని కోర్టులో రిమాండ్ చేసినట్లు రూరల్ ఎస్‌హెచ్‌వో సంతో‌ష్ కుమార్ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

త్రిపురారం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం నల్లగొండ జిల్లా త్రిపురారం మండలంలోని నాగార్జునసాగర్ ఎడమకాల్వలో లభ్యమైంది. ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కంపసాగర్ గ్రామశివారులోని ఎడమకాల్వలో మృతదేహం ఉన్నట్లు గురువారం రాత్రి 9 గంటలకు స్థానికుల ద్వారా సమాచారం అందిందన్నారు. సుమారు 30 ఏళ్ల లోపు వయస్సు గల పురుషుడు మృతదేహంపై నడుముపైన ఎరుపు రంగు మొలతాడు, నలుపు రంగులోని డ్రాయర్ ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా కుడిచేయి ఉంగరం వేలుకి లక్ష్మీదేవి పంచలోహ ఉంగరం ఉందన్నారు. ఈ మృతదేహం ఆనవాళ్లు ఎవరైనా గుర్తిస్తే త్రిపురారం ఎస్ఐ 8712670196, నిడమనూరు ఎస్ఐ 8712670195, హాలియా సర్కిల్ సీఐ 8711267052 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

213 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మాడ్గులపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా తరలిస్తున్న 213 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని టోల్‌గేట్ వద్ద రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని సివిల్ సప్లయ్ టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, పాలకవీడు, నేరేడుచర్ల, మిర్యాలగూడ పరిసరప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని సేకరించి లారీలో తరలిస్తుండగా అందిన సమాచారంతో పట్టుకున్నామన్నారు. 700బస్తాల్లోని సుమారు 213 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. రేషన్ బియ్యాన్ని లారీలో మహారాష్ట్రకు సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో సివిల్ సప్లయ్ అధికారులు, టాస్క్‌ఫోర్స్ అధికారుల సమన్వయంతో పట్టుకున్నామని బియ్యం వ్యాపారి దివ్యల మౌనిష్, లారీ యజమాని సురేంద్రశ్యామ్‌రావుమూడే, లారీడ్రైవర్ జిలాని ముస్తఫాషేక్, క్లీనర్ యువరాజు లక్ష్మణ్‌లపై సివిల్‌సప్లయ్ డీటీ జావిద్, ఆర్ఐ సైదులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసులను నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే ఉపేక్షించేదిలేదన్నారు.



పట్టుకున్న రేషన్ బియ్యం లారీతో పోలీసులు, రెవెన్యూ అధికారులు

ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్

నకిరేకల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బైక్‌చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.18 లక్షల విలువైన 24 బైకులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ వెల్లడించారు. నకిరేకల్ పట్టణంలోని తాటికల్ రోడ్డుకు చెందిన పాలడుగు అశోక్, నార్కట్‌పల్లి మండలం అక్కనపల్లికి చెందిన ఏర్పుల పరుశరాములు, నార్కట్‌పల్లి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బోడ సాయిరాం కలిసి కొంతకాలంగా బైక్‌ల దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇలా 24 బైక్‌లను చోరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఇళ్లు, బార్‌షాప్‌లు, హోటళ్ల ముందు పార్కింగ్ చేసిన వాహనాలను పథకం ప్రకారం పాతతాళం చెవితో తాళాలు తీసి అపహరిస్తున్నారన్నారు. నకిరేకల్‌లో తొమ్మిది, సూర్యాపేటలో ఒకటి, చౌటుప్పల్‌లో ఒకటి, హైయత్‌నగర్‌లో మూడు, వనస్థలిపురంలో ఒకటి, ఎల్బీనగర్‌లో ఐదు, చైతన్యపురిలో ఒకటి చొప్పున బైక్‌లను దొంగిలించారని, మిగతా బైక్‌ల వివరాలు తెలియాల్సి ఉందన్నారు. 24 బైక్‌లలో వారికి తెలిసిన వారికి 11 బైక్‌లు విక్రయించారని, మిగతా 13 బైక్‌లను నకిరేకల్‌లోని పాలడుగు అశోక్ ఇంటివెనుక ఆవరణలో దాచినట్లు ఎస్పీ తెలిపారు. గురువారం సాయంత్రం నకిరేకల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ లచ్చిరెడ్డి, పోలీసులు, 100 సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా పాలడుగు అశోక్ ఒక బైక్‌పై, ఏర్పుల పరుశరాములు, బోడ సాయిరాం మరో బైక్‌పై వచ్చారని, వారిని లైసెన్స్ చూపించాలని పోలీసులు అడగడంతో లేదని చెప్పడంతో అనుమానం వచ్చి విచారించినట్లు ఎస్పీ తెలిపారు. విచారణలో బైక్‌ల దొంగతనాల గురించి ఒప్పుకున్నట్లు ఎస్పీ చెప్పారు. ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామని, 24 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. సమావేశంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, నకిరేకల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ లచ్చిరెడ్డి పాల్గొన్నారు. కేసు ఛేదనలో సహకరించిన పోలీసులు వెంకటేశ్వర్లు, ఎం.శ్రీను, వీ.సురేష్, డీ.శ్రీకాంత్‌లకు ఎస్పీ రివార్డులను అందజేసి, అభినందించారు.





వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శరత్‌చంద్రపవార్, దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న వాహనాలు

నిలిచిన మూసీ నాలుగో విడత నీటి విడుదల



నీటి విడుదల నిలిచిన మూసీ కుడి ప్రధానకాల్వ

కేతేపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మూసీ ఆయకట్టుకు చివరిదైన నాలుగో విడత సాగు నీటి విడుదలను అధికారులు శుక్రవారం నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టులో యాసంగి పంటల సాగుకు దాదాపు 100 రోజుల పాటు సాగునీటిని అందించేలా గతేడాది డిసెంబరులో అధికారులు నిర్ణయించిన షెడ్యూలు గడువు పూర్తికావడంతో నీటి విడుదలను నిలిపివేశారు. గత నెల 19న ఆయకట్టుకు చివరిదైన నాలుగో విడత సాగునీటిని నీటిని విడుదల చేశారు. దాదాపు 17రోజుల పాటు నీటి విడుదల కొనసాగింది. నాలుగో విడత నీటి విడుదల రోజు ప్రాజెక్టు నీటిమట్టం 629.44అడుగులుగా ఉండగా చివరి తడి నీటి విడుదల నిలిపి వేసే నాటికి ప్రాజెక్టు నీటిమట్టం దాదాపు ఏడు అడుగుల మేర తగ్గి 622.97అడుగులు(0.67టీఎంసీలు)కు చేరింది.

స్పోర్ట్స్ నిధులను ఖర్చుచేయని హెచ్‌ఎంలపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): క్రీడానిధి కింద 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం విడుదల చేసిన స్పోర్ట్స్ గ్రాంట్‌ను ఖర్చుచేయకుండా సొంతపనులను వాడుకున్న ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బీ.సురేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి డాక్టర్ బీ బాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రాథమిక పాఠశాలకు, ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.10 వేలు, ఉన్నత పాఠశాలకు రూ.25వేలు క్రీడా పరికరాల కొనుగోలు నిమిత్తం నిధులను విడుదల చేశారన్నారు. వాస్తవంగా ఈ నిధులను ఈ విద్యాసంవత్సరంలోనే క్రీడాపరికరాల కొనుగోలుకు, క్రీడా స్థలంలో కోర్టుల ఏర్పాటుకు వినియోగించి మేలో జరిగే ఆడిటింగ్‌లో సంబంధిత బిల్లులు అందజేసి ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ పొందాల్సి ఉందన్నారు. కానీ జిల్లాలోని కొంతమంది ప్రధానోపాధ్యాయులు ఇప్పటివరకు ఎలాంటి క్రీడాపరికరాలు కొనకుండా స్పోర్ట్స్ గ్రాంట్‌ను వేరే అవసరాలకు వాడుకొని నకిలీ బిల్లు తయారు చేసి ఆడిటింగ్‌లో చూపించడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. మరి కొంతమంది హెడ్‌మాస్టర్లు నామమాత్రంగా కొనుగోలు చేసి మిగతా డబ్బులను సొంతానికి వాడుకున్నారన్నారు. ఈ విషయంపై డీఈవోకు ఫిర్యాదుచేయగా ఇప్పటివరకు అలాంటి హెచ్‌ఎంలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇదే విషయంపై నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: పీడీ

హాలియా, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరను పొందాలని డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, డీసీవో పాత్యానాయక్ అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా అనుముల మండలం పులిమామిడి, శ్రీనాథపురం, రామడుగు, ఇబ్రహీంపేట, మారేపల్లి గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, మాట్లాడారు. నిబంధనల మేరకు 17శాతం తేమ కలిగిన ధాన్యాన్ని రైతులు శుభ్రపరుచుకొని కేంద్రాలకు తీసుకువస్తే రూ.2,320 మద్దతు ధర పొందవచ్చని సూచించారు. రైతుల ఖాతాల్లో డబ్బులు కూడా వెంటనే జమవుతాయని రైతులు అందుకుగాను ట్యాబ్ ఆపరేటర్‌కు కావాల్సిన పత్రాలను అందజేయాలన్నారు. కార్యక్రమంలో యడవల్లి నరేందర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, గౌని రాజారమే‌ష్‌యాదవ్, నల్లబోతు వెంకటయ్య, డీపీఎం అరుణ్‌కుమార్, మార్కెటింగ్ ఏడీ జ్యోతి, ఏపీఎం కళావతి, ఏవో సరిత, సీఈవో రావుల సత్యం, పీఏసీఎస్ డైరెక్టర్లు నాగయ్య, వెంకటయ్య, దనలక్ష్మి, వెంకట్‌రెడ్డి, మజారుద్దీన్, శ్రీనివాస్, సైదయ్య పాల్గొన్నారు.

కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య



దేవుడు(ఫైల్)

నాగార్జునసాగర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): భార్య పుట్టింటికి వెళ్లడం, తండ్రి మరణించడంతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ సంపత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాగర్ పైలాన్‌కాలనీకి చెందిన చోడేపల్లి దేవుడు(45)కి భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు. తమను బాగా చూసుకోవడం లేదని పదేళ్ల కిందట భార్య తల్లిగారింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి దేవుడు తన తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాడు. గత ఏడాది తండ్రి మృతి చెందాడు. మనస్తాపంతో ఏపనీ చేయకుండా మద్యం తాగుతూ తిరుగుండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు తల్లి పనికి వెళ్లినపుడు ఇంట్లో ఉరివేసుకున్నాడు. మధ్యాహ్నం పని ముగించుకుని ఇంటికి వచ్చిన తల్లి కుమారుడిని చూసి ఇరుగుపొరుగు వారిని పిలిచి, పోలీసులకు సమాచారం ఇచ్చింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కమలానెహ్రూ ఆసుపత్రికి తరలించారు.దేవుడు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కిడ్నాప్‌నకు గురైన వ్యక్తి హత్య



హరిశ్చంద్ర(ఫైల్)

నాగార్జునసాగర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో కిడ్నాప్‌నకు గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లావాసి హత్యకు గురయ్యాడు. ఈ మేరకు ఎస్ఐ సంపత్ ఒక ప్రకటనను శుక్రవారం విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా మాచర్ల మండలం పసివేముల గ్రామానికి చెందిన హరిశ్చంద్ర(60) గ్రామంలో గతంలో జరిగిన గొడవల వల్ల నల్లగొండ జిల్లా కనగల్‌కు వచ్చి జీవిస్తున్నాడు. పింఛన్ కోసం బుధవారం సాగర్‌కు రావడంతో సమాచారం తెలుసుకున్న ప్రత్యర్థులు అతడిని హిల్‌కాలనీలోని సత్యనారాయణస్వామి ఆలయం వద్ద కిడ్నాప్ చేశారు. భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు శుక్రవారం పల్నాడు జిల్లా పసివేమముల గ్రామంలోని వ్యవసాయ పొలంలో అతడి మృతదేహాన్ని గుర్తించినట్లు ప్రకటనలో ఎస్ఐ పేర్కొన్నారు. హరిశ్చంద భార్య ఫిర్యాదులో పేర్కొన్న నిందితుల్లో ఒకరైన కోటమ్మను విచారించగా హత్య విషయం తెలిసిందన్నారు. నిందితుల్లో ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మఠంపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం హనుమంతులగూడెం గ్రామశివారులో గురువారం రాత్రి జరిగింది. ఎస్ఐ బాబు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన యాతం సైదులు(53) పనినిమిత్తం గురువారం రాత్రి కల్మల్‌చెర్వు నుంచి హనుమంతులగూడెం వచ్చారు. పని ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సైదులు అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వెళ్తన్న వాహనదారులు చూసి వ్యక్తిని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. సైదులకు భార్య, పిల్లలు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చిట్యాల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పోలీస్‌స్టేషన్ ఎదురుగా శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. చిట్యాలకు చెందిన జడల మల్లయ్య మోపెడ్ వాహనంపై పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా హైదరాబాద్ నుంచి నార్కట్‌పల్లి వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో గాయపడిన మల్లయ్యను చికిత్సనిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డి దగ్ధం



మోతె, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్‌లో తరలిస్తున్న గడ్డి, ట్రాలీ దగ్ధమైంది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలం విభలాపురంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాంపురం తండాకు చెందిన ఆంగోతు నాగునాయక్ విభలాపురం గ్రామం నుంచి ట్రాక్టర్‌పై గడ్డిలోడును నాయకన్‌గూడెం తీసుకెళ్తున్నాడు. విభలాపురం చెరువుకట్ట వెంబడి ఉన్న మెయిన్‌లేన్ విద్యుత్‌తీగలు తగిలి షార్ట్‌సర్క్యూట్ కావడంతో ట్రాక్టర్‌లో ఉన్న గడ్డి, ట్రాక్టర్ ట్రాలీ పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్‌తీగలు కిందకు వేలాడుతుండడంతోనే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. రూ.రెండు లక్షలకు పైగా నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మినీ రవీంద్రభారతి ప్రారంభమెప్పుడో..?

▶▶ ఏడాది క్రితమే కళాభారతి నిర్మాణం పూర్తి ▶▶ ఈనెల 16న తెలుగు నాటక రంగదినోత్సవం సందర్భంగా ప్రారంభించాలని వేడుకోలు

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)

మిర్యాలగూడ పట్టణంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కళావేదికకు రాజకీయ గ్రహణం వీడడం లేదు. పౌరాణిక కళలను బతికించాలనే తపనతో తెలుగు సాహిత్య, సాంస్కృతిక రంగంలో అంతర్భాగమైన పౌరాణిక పద్య, గద్య నాటకాలను పరిరక్షించుకోవాలనే ఆలోచనతో తెలుగు భాషా ఔనత్యాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని దాదాపుగా 40 ఏళ్లుగా 40 మంది కళాకారులు మిర్యాలగూడ కేంద్రంగా సాంస్కృతిక కళాక్షేత్రం నిర్వహిస్తూ కళలకు జీవం పోస్తున్నారు. కళాపోషకుల అనుగ్రహంతో అనేక ఏళ్లుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి నాటక పోటీలు నిర్వహిస్తూ కళల పునరుజ్జీవనానికి కృషి చేస్తూ వస్తున్నారు. అనేక ప్రదేశాల్లో జరిగిన నాటక పోటీల్లో బహుమతులు సైతం పొందుతూ వస్తున్నారు. అయితే తాము నాటక పోటీలకు ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు, తాము నిర్వహించే నాటక పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన కళాకారులకు ఎలాంటి వసతులు లేకపోవడం, రీహర్సల్స్, విశ్రాంతి తీసుకోవడానికి వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మిర్యాలగూడ హౌసింగ్‌బోర్డులోని వేంకటేశ్వర ఆలయ కమిటీ సహకారంతో జాతీయ స్థాయి నాటక పోటీలను సైతం అరకొర వసతుల మధ్య నిర్వహించారని అభిప్రాయం వ్యక్తమవుతోంది. రీహర్సల్స్, వసతికి రైస్‌మిల్లర్స్ భవన్‌ను వినియోగించుకోవాల్సి వచ్చింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లాగా మిర్యాలగూడలో మినీ రవీంద్రభారతిని నిర్మించి కళాప్రదర్శన, కళాకారులకు విశ్రాంతిని ఏర్పాటు చేయాలని అనేక మంది ప్రజాప్రతినిధులను అభ్యర్థించారు. నాటి మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి చొరవతో సూదిని జైపాల్‌రెడ్డి ఎంపీ కోటాలో రూ.కోటి మంజూరు చేయగా 2008-09లో ఎన్ఎస్పీ మైదానంలో మినీ రవీంద్రభారతి పనులు ప్రారంభమయ్యాయి.



మిర్యాలగూడలో నిర్మాణం పూర్తయిన కళావేదిక భవనం

రూ. 10 కోట్లతో నిర్మాణం

2008లో రూ.2 కోట్ల అంచనా మినీ రవీంద్రభారతి భవన నిర్మాణం ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రారంభించిన భవనాన్ని నిధుల కొరత వెంటాడింది. కేంద్రం రూ. కోటి విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల కాలేదు. దీంతో బేస్‌మెంట్, పిల్లర్ల దశలోనే చాలా కాలం నిర్మాణం నిలిచిపోయింది. అనంతరం 2013- 14లో ఎంపీ నిధులు రూ.30 లక్షలు మంజూరు చేశారు. 2014-15లో మరో రూ.కోటి ఎంపీ కోటా నుంచి మంజూరు చేశారు. 2016లో ఎస్టీఎఫ్ నుంచి రూ.2 కోట్లు విడుదల చేశారు. పబ్లిక్ హెల్త్‌శాఖ ఆధ్వర్యంలో 4.30 కోట్లు ఖర్చయినప్పటికీ స్లాబ్ మాత్రమే పూర్తై అసంపూర్తిగా నిలిచిపోయింది. రెండో ఫేజ్‌లో భవన నిర్మాణ బాధ్యతలు మునిసిపల్ శాఖకు బదిలీ అయ్యాయి. 2021-22, 2022-23లో రూ.కోటి చొప్పున రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసి ఆడిటోరియంలో సీట్లు, కార్పెట్స్, ఇంటర్నల్ రోడ్స్, పోర్టికో, మెయిన్ గేట్స్, సౌండ్‌ప్రూఫ్, లైటింగ్ సంబంధించిన 95 శాతం పనులు పూర్తి చేశారు. గార్డెనింగ్, ల్యాన్ తదితర పనులకు మరో రూ.కోటిన్నర వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

స్వాధీనం చేసుకొని మునిసిపల్ శాఖ

2023 నవంబర్ నాటికి కళావేదిక పూర్తయ్యింది. అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌తో ప్రారంభింప చేయాలని నాటి ఎమ్మెల్యే భాస్కర్‌రావు కేసీఆర్ కళాభవన్‌గా నామకరణం చేశారు. ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ బిజీగా ఉండడంతో మిర్యాలగూడకు రాలేక పోవడంతో నల్లగొండ సభలోనే ప్రారంభోత్సవం గావించారు. అనంతరం 2023 డిసెంబర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, ఎమ్మెల్యేగా బీఎల్ఆర్ గెలుపొందడంతో కళావేదికపై రాజకీయ రగడ మొదలైంది. మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించకుండానే కళావేదికకు కేసీఆర్ పేరును ఖరారు చేయడం సమజసం కాదని కాంగ్రెస్ నేతలు ఆక్షేపించారు. ఎంపీ ఎన్నికల సమయం లో కళావేదికపై ఉన్న కేసీఆర్ పేరును మూసి వేసి కళావేదిక గేటుకు తాళం వేశారు. కాగా కళావేదికకు నిధులు మంజూరు చేసి నిర్మాణానికి తోడ్పాటునందించిన జైపాల్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కలెక్టర్‌కు సిఫార్సు చేసినట్లు తెలిసింది. నిర్మాణపనులు పూర్తి చేశాం. మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని కాంట్రాక్టర్ లెటర్ ఇచ్చినట్లు చెబుతునప్పటికీ దానిని అధీనం చేసుకోకుండా చేయ గేటుకు తాళం తీయకుండా వృథాగా వదిలి వేశారని ఆరోపిస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలునిర్వహించాలనుకుంటున్నాం



ఇటీవల సురభి నాటక సమాజం వారు 7 రోజుల పాటు నల్లగొండ, మహబూబ్‌నగర్ జోనల్ నాటక పోటీలు నిర్వహించేందుకు కళావేదికను ఇవ్వాలని కలెక్టర్ నుంచి లేఖ తెచ్చినప్పటికీ కోరాం. స్థానిక అధికారులు నిరాకరించారు. ఏప్రిల్ 16న కందుకూరి వీరేశలింగం జన్మదినం తెలుగు నాటక రంగదినోత్సవం సందర్భంగా మిర్యాలగూడలో రాష్ట్ర స్థాయి పాటలు, పద్యాలు, ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహించాలనుకుంటున్నాం. మిర్యాలగూడ కళాకేంద్ర భవన్‌లో పోటీలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించాలని తెలుగు నాటక అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య ద్వారా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను సంప్రదించాం. త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

- పరిమి రామావతారం మిర్యాలగూడ కళాక్షేత్రం అధ్యక్షుడు, లక్ష్మీనారాయణ శర్మ ఆర్గనైజింగ్ సెక్రటరీ, పులి కృష్ణమూర్తి కార్యదర్శి

కలెక్టర్‌కు నివేదిక పంపాం



కళావేదికలో వాష్‌రూమ్ ఫినిషింగ్ పని రెండురోజుల క్రితమే పూర్తయ్యాయి. జనరేటర్ కూడా ఏర్పాటు చేశాం. కరెంటు కనెక్షన్ ఇచ్చేస్తే కళావేదిక అందుబాటులోకి వస్తుంది. కాగా కళావేదిక నెలవారి కరెంటు ఖర్చు రూ. 70 వేల ఇరువురు ఎలక్ట్రీషియన్లు, ఇరువురు వాచ్‌మన్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. వీరి జీతభత్యాలకు మరో రూ. 40-50 వేల ఖర్చు వస్తుంది. దీనిని బట్టి కళావేదిక నిర్వహణ వ్యయంపై చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్‌కు నివేదిక పంపాం. వారి నిర్ణయానుసారం రెండు మూడు రోజుల్లో కళావేదికను వినియోగంలోకి తెచ్చే వీలుంది.

-ఎండీ యూసుఫ్, మునిసిపల్ కమిషనర్, మిర్యాలగూడ

కూరగాయల సాగు అంతంతే



(5వ పేజీ తరువాయి)

దళారులు ధరలను అమాంతం పెంచేస్తున్నారు.

భారంగా మారిన కూరగాయల సాగు

వరి, పత్తి పంటలకు వస్తున్న పెట్టుబడుల కంటే కూరగాయల సాగుకు కూడా అధికంగా పెట్టుబడులు వస్తుండడంతో రైతులు వీటి సాగుకు వెనుకంజ వేస్తున్నారు. ఒక్కోసారి దిగుబడి అధికంగా వచ్చినా కూరగాయలకు మార్కెట్‌లో ధర లభించని పరిస్థితులు ఉంటున్నాయి. ఎప్పుడు ధరలు పెరుగుతాయో, ఎప్పుడు పడిపోతాయో తెలియకపోవడంతో రైతులు ఏ సీజన్‌లో ఏ కూరగాయ సాగు చేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉంటున్నారు. వరి, పత్తి పంటల సాగుతో పోలిస్తే కూరగాయల సాగుకు శ్రమ కూడా అధికంగా ఉంటుంది. వ్యయ ప్రయాసాలకోర్చి పంట పండిస్తే విక్రయించేందుకు పూర్తిగా దళారులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. దళారులు ఎంత ధర చెబితే అంత, లేదంటే మార్కెట్‌లో ఉండి విక్రయించాలంటే రైతులకు వీలుపడటం లేదు. ఈ నేపథ్యంలో రైతులు కూరగాయల సాగు అంటే వెనుకడుగు వేస్తున్నారు. వాతావరణం సహకరించని పరిస్థితుల్లో కూడా కూరగాయలు సాగు చేసే రైతులు నష్టపోతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోతుండటంతో రైతులు వీటి సాగుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి కూరగాయల సాగును ప్రోత్సహిస్తేనే ఉమ్మడి జిల్లాలో కొంత మేరకైనా సాగయ్యే అవకాశం ఉంది. బిందు సేద్యం కోసం 90శాతం రాయితీని ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది కార్యరూపం దాల్చడం లేదు. బిందు సేద్యానికి ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, చిన్న, సన్నకారు రైతులకు 90శాతం, పేద రైతులకు 80శాతంతో బిందు సేద్యం రాయితీ కల్పించాల్సి ఉంది. మల్చింగ్‌కు 50శాతం రాయితీ ఇవ్వాల్సి ఉండగా, ఇది కాగితాలకే పరిమితమైంది.

సబ్సిడీపై నారు అందజేస్తున్నాం



కూరగాయల సాగుకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాన్ని రైతులకు కల్పిస్తున్నాం. కూరగాయల సాగును ప్రోత్సహించడంతో పాటు రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నాం. సామాన్యులకు ధరలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే దొండకాయ జిల్లా నుంచి హైదరాబాద్, విజయవాడ వంటి ప్రాంతాలకు ఎగుమతి అవుతోంది. కొంత మేర మిరప, వంగ వంటి నారును కూడా సబ్సిడీపై ఇస్తున్నాం. రైతులు కూరగాయల సాగుకు ముందుకు వస్తే వివిధ రకాల రాయితీలను అందజేస్తాం. డ్రిప్‌తో కూడా కూరగాయల సాగుకు అవకాశం ఉంది. బిందు సేద్యం రాయితీపై వస్తుంది. తక్కువ నీటితోనూ ఎక్కువ కూరగాయలు సాగు చేసే అవకాశం ఉంటుంది.

- పిన్నపురెడ్డి అనంతరెడ్డి, ఉద్యానశాఖ అధికారి, నల్లగొండ

వయోవృద్ధులను వేధిస్తే కఠిన చర్యలు: డీపీసీ

భువనగిరి టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వయోవృద్ధులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ అక్షాంశ్ యాదవ్ అన్నారు. శుక్రవారం భువనగిరిలో తనను కలిసిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీతో ఆయన మాట్లాడారు. వయోవృద్ధుల సంక్షేమం, రక్షణ చట్టాలు, ఉల్లంఘించిన వారిపై తీసుకునే చర్యలు తదితర అంశాలపై పోలీస్‌స్టేషన్ల వారీగా అవగాహన కల్పిస్తామన్నారు. వేధింపులను ఎదుర్కొనే వయోవృద్ధులు సమీపంలోని పోలీస్‌స్టేషన్లను సంప్రదించాలన్నారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత పిల్లలదేనని అన్నారు. సమాజం కూడా వారి పట్ల ఆదరణ చూపాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టం ఫ్లెక్సీని విడుదల చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.పూర్ణచందర్‌రాజు, ఎర్రగుంట వెంకటేశం, కోశాధికారి డీఎన్ రావు పాల్గొన్నారు.

వైభవంగా సువర్ణ పుష్పార్చన



అద్దాల మండపంలో ఊంజల్ సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా జరిపారు. ఆగమశాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన పూజారులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో పర్వతవర్ధిని శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి నిత్య పూజలు, యాగశాలలో చండీహోమం శైవాగవ పద్ధతిలో చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ.15,23,847ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటయ్యగౌడ్



భువనగిరి టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా వల్లందాస్ వెంకటయ్య గౌడ్, డాక్టర్ బొల్లెపల్లి కుమార్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఆ రెండు స్థానాలకే ఎన్నికలు జరగగా మిగతా స్థానాలకు ఏకగ్రీవం అయిన విషయం విదితమే. అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, ప్రత్యర్థి నిషంగి విద్యాసాగర్‌పై తొమ్మిది ఓట్ల తేడాతో, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కుమార్ ప్రత్యర్థి మేడబోయిన యాదగిరిపై 19 ఓట్ల తేడాతో గెలుపొందారు. 136 మంది న్యాయవాదులకుగాను 133 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్టు ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్‌రెడ్డి తెలిపారు. అయితే మిగతా ఏడు స్థానాలకు ఆరు ఏకగ్రీవంగా కాగా క్రీడల కార్యదర్శికి ఎవరు నామినేషన్ వేయలేదు. గెలుపొందిన అధ్యక్ష కార్యదర్శులను పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అభినందించారు.

సంగెం కృష్ణకు సన్మానం



కృష్ణను సన్మానిస్తున్న దేవాలయం అధ్యక్షుడు సీత సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణానికి చెందిన యువకుడు సంగెం కృష్ణ ఇటీవల భగవద్గీత శ్లోకాల పఠనంలో విశేష ప్రతిభను చాటి దుండిగల్ గణపతి సచ్చిదానంద స్వామిజీ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ సాధించాడు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని ప్రసిద్ధ మార్కండేశ్వరస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో కృష్ణను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు డా.సీతసత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత అంజనేయులు, అంకం యాదగిరి, రుద్ర బాలరాజు - బాలమణి, దేవాలయం ధర్మకర్తలు మెరుగు యతినందం, పెండెం పాండు, నక్క రామచంద్రం, దోర్నాల గణేష్ పాల్గొన్నారు.

రామాలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠ



దాచారం రామాలయంలో నిర్వహిస్తున్న అగ్ని ప్రతిష్ఠ

మోత్కూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మోత్కూరు మండలం దాచారం రామాలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా నూతన విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25వ తేదీన రాత్రి ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు శ్రీసీతారామచంద్రమూర్తి, లక్ష్మణ, రంగనాథస్వామి విగ్రహాలను ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. విగ్రహాల చోరీతో ఆలయంలో నిత్య పూజలు నిలిచి పోగా గత మార్చి 16న సంప్రోక్షణ నిర్వహించి నిత్య పూజలు ప్రారంభించారు. శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణం నిర్వహించాల్సి ఉన్నందున దాతల సహకారంతో శ్రీఅంజయ, లక్ష్మణ, సీతా సమేత రామచంద్రమూర్తి, రంగనాథస్వామిల నూతన విగ్రహాలను తెచ్చి ప్రాణప్రతిష్ఠ చేసి ఈ నెల 3, 4 తేదీల్లో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆలయంలో పునః ప్రతిష్ఠించారు. శుక్రవారం మహాకుంభ ప్రతిష్ఠ, అగ్నిప్రతిష్ఠ, మూర్తులకు పంచగవ్యస్నపనం, ఫలపుష్పశయాధివాసం, జలాధివాసం, పూర్ణాహుతి నిర్వహించారు. యాజ్ఞికులు కిడాంబి నర్సింహ బేహికన్‌స్వామి, ఆలయ పూజారి శ్రీనివాసాచార్యులు, ఆలయ ఈవో రాంగోపాల్‌రావు పాల్గొన్నారు.

మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

● జిల్లా తూనికలు, కొలతల అధికారి కె.వెంకటేశ్వర్లు

రామన్నపేట, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): వ్యాపారులు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా తునికలు, కొలతల అధికారి కె.వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఐకేపీ పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసిన సందర్భంలో తూనికలు, కొలతల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏమైనా ఫిర్యాదులు ఉంటే చేయాలని, తామంతా అందుబాటులోనే ఉంటామని తెలిపారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

దాయం విక్రంరెడ్డి మృతి



దాయం విక్రంరెడ్డి (ఫైల్)

తుంగతుర్తి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన సీపీఐ నేత, మాజీ సర్పంచ్ దాయం విక్రంరెడ్డి(73)అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన దాయం రాజిరెడ్డి కుమారుడే విక్రమ్‌రెడ్డి. 50ఏళ్ల రాజకీయ జీవితంలో ఆయన మొదట్లో సీపీఐలో చురుకుగా పనిచేశారు. అనంతరం సంకినేని వెంకటేశ్వర్‌రావుకు ప్రధాన అనుచరుడిగా తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసి మార్కెట్‌ను అభివృద్ధి పథంలో నడిపించారు. వెంపటి గ్రామ సర్పంచ్‌గా సుదీర్ఘ కాలం పనిచేసి గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారు. వెంపటి గ్రామంలో నవీన యువజన సంఘం ఏర్పాటు చేసి కబడ్డీ క్రీడలకు వన్నె తెచ్చారు. మండలంలోని మొట్టమొదటిసారిగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు.

మృతదేహానికి ఎమ్మెల్యే సామేలు నివాళి

వెంపటి గ్రామంలో దాయం విక్రంరెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే మందుల సామేలు పూలమాల నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారానికి తుది శ్వాస వరకు విక్రంరెడ్డి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ డైరక్టర్ గుడిపాటి సైదులు, సుంకరి జనార్దన్, దాయం సోమిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సగ్గం నర్సయ్య, మాజీ సర్పంచ్ పద్మ, సత్యనారాయణ గౌడ్, సూదగాని రాజయ్య, జెట్టి సోమయ్య, మాదరబోయిన రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో నేడు మెగా జాబ్‌మేళా

● యువతేజం ఆధ్వర్యంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

● హాజరు కానున్న 100కు పైగా కంపెనీల ప్రతినిధులు

● ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండలో అవగాహన కల్పిస్తున్న టూటౌన్ ఎస్ఐ సైదులు, పోలీసులు

నల్లగొండ క్రైం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కఠినత్వాన్ని ప్రదర్శించే పోలీస్‌శాఖ దానికి భిన్నంగా ప్రజలకు మరింత దగ్గరయ్యేలా చేసేందుకు జిల్లా పోలీస్‌బాస్ శరత్‌చంద్రపవార్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ తనదైన మార్క్‌ను చాటుతున్నారు. ఇప్పటికే జిల్లాలో మిషన్ పరివర్తన్‌లో భాగంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తూ పక్కా ప్రణాళికతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామీణ స్థాయి యువతను కూడా సన్మార్గంలో పయనించే విధంగా వారిలో చైతన్యాన్ని నింపుతూ మండల స్థాయిలో క్రీడా పోటీలను సైతం నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల, జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన జట్లకు నగదు ప్రోత్సాహకాలను సైతం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో మెగా జాబ్ మేళాను సైతం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మెగా జాబ్ మేళాకు 100కు పైగా వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆయా కంపెనీల ప్రతినిధులు నిరుద్యోగయువతను వారి విద్యార్హత, వారికి ఉన్న నైపుణ్యాన్ని బట్టి ఎంపిక చేయనున్నారు. ఈ జాబ్ మేళాను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ జాబ్‌మేళాలో ఎంపికైన వారికి వెంటనే నియామక పత్రాలను సైతం అందజేయనున్నారు. ఈ జాబ్‌మేళాలో బ్యాంకింగ్‌తో పాటు వివిధ సెక్టార్లలో జిల్లా వ్యాప్తంగా ఆయా కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. పదవ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, పీజీతో పాటు టెక్నికల్ కోర్సులు చేసిన వారు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ జాబ్ మేళా ద్వారా సుమారుగా 3వేల మంది వరకూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు.

సన్నబియ్యం పథకం పేదలకు వరం

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

● పేద కుటుంబం ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే



నకిరేకల్‌లో వల్లాల లక్ష్మమ్మ, సైదులు ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, ఏప్రిల్ 4, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం పేద కుటుంబాలకు వరంలాంటిదని నల్లగొండ జిల్లా నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని రైతు కూలీలైన వల్లాల లక్ష్మమ్మ, సైదులు దంపతులు సన్నబియ్యం పథకం కింద తెచ్చుకున్న భోజనం చేసేందుకు శుక్రవారం వారి ఇంటికి రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించడంతో మధ్యాహ్నం ఆయన వెళ్లారు. వారి ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో వండిన భోజనం చేయాలని దంపతులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తిచేయగా, ఆయనతో పాటు మరికొంతమంది నాయకులు భోజనం చేశారు. కుటుంబానికి 24కిలోల బియ్యం వచ్చాయని, సన్నబియ్యంతో కుటుంబానికి నెలకు రూ.1000 మిగులుతున్నాయని ఆ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకోసమే సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. తమ ఇల్లు కూలిపోయే దశలో ఉందని వారు ఎమ్మెల్యేకు విన్నవించుకోగా, తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నకిరేకల్ మండలంలోని కడపర్తి గ్రామంలో సన్నబియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో నకిరేకల్ తహసీల్దార్ జమీరుద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, కౌన్సిలర్ గాజుల సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షలు

నల్లగొండ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పబ్లిక్ థియరీ పరీక్షలు ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు, ఈ నెల 26 నుంచి మే 3వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఈవో భిక్షపతి, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సత్తమ్మ తెలిపారు. నల్లగొండ పట్టణంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణకు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఓపెన్ స్కూల్ పరీక్షలు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

చిట్యాలరూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీర్చుతాయని చిట్యాల మార్కెట్ చైర్‌పర్సన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వట్టిమర్తి బస్‌స్టేజీ వద్ద శుక్రవారం ఎంపీఎల్ పరిశ్రమ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వినయ్‌రెడ్డి, మోహన్, పల్లవి, ఆసీఫ్, వెంకన్న, సంజీవ, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం విజయవంతం చేయాలి

నల్లగొండ కల్చరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 6వ తేదీన శ్రీ సోమేశ్వరశివ జ్ఞానపీఠం ట్రస్ట్ చెర్వుగట్టు ఆధ్వర్యంలో నిర్వహించే కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ట్రస్టు అధ్యక్షుడు పోతులపాటి అరుణరామలింగేశ్వరశర్మ, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ తండు కృష్ణకౌండిన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ రాష్ట్రాల నుంచి 70 మంది కవులు కవి సమ్మేళనంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అనంతరెడ్డి


అనంతరెడ్డి


నగేష్

నల్లగొండ క్రైం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): బార్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా కార్యవర్గం ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. నల్లగొండ జిల్లా కోర్టులో శుక్రవారం నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా కట్టా అనంతరెడ్డి ప్రత్యర్థి సతీష్‌పై 16 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా మంద నగేష్ ఆయన ప్రత్యర్థి ఎస్‌పీ ప్రవీణ్‌పై 22 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అదే విధంగా ఉపాధ్యక్షుడిగా ఎం.నాగిరెడ్డి, పెరుమాళ్ల శేఖర్, జాయింట్ సెక్రటరీగా ఎండీ.ఫెరోజ్, కోశాధికారిగా బరిగెల నగేష్, గేమ్స్ సెక్రటరీగా గోసుల నాగార్జున శివప్రసాద్, కల్చరల్ సెక్రటరీగా వెంకన్న బొమ్మరగాని, లైబ్రరీ సెక్రటరీగా బి.మధుతో పాటు ఈసీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజును నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి, మంద నగేష్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఎన్నికల ప్రధాన అధికారిగా గుండె వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఎన్నికల అధికారులుగా సయ్యద్ జమీల్, వెంకట్‌రెడ్డి వ్యవహరించారు.

ఏవోలు రైతులకు అందుబాటులో ఉండాలి

● శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండటౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ విస్తరణ అధికారులు ఎప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయానికి సంబంధించిన తగు సలహాలు, సూచనలు చేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గ్రాడ్యుయేట్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. అనంతరం సుఖేందర్‌రెడ్డి వారికి పలు సూచనలు సలహాలను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాలకూరి యాదగిరిగౌడ్, జిల్లా అధ్యక్షుడు అభిలాష్‌రెడ్డి, సెక్రటరీ నవీన్, కోశాధికారి కీర్తన, ముజహిద్, అబ్దుల్ సత్తార్, విష్ణువర్ధన్‌రెడ్డి, మానిశా, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిగూడెంలో రాజకీయ జోక్యం లేదు

● 6 నెలల్లో ఐదుగురు కార్యదర్శుల కథనంపై అధికారుల సమీక్ష


గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో

నార్కట్ పల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో రాజకీయ జోక్యం లేదని ఎంపీడీవో ఉమేష్‌చారి తెలిపారు. 6 నెలలు ఐదుగురు కార్యదర్శుల శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై మండల అధికారులు స్పందించారు. ఎంపీడీవో ఉమేష్‌చారి, ఎంపీవో సుధాకర్ శుక్రవారం ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. అదనపు బాధ్యతలతో ఎల్లారెడ్డిగూడెం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శ్రావణితో పంచాయతీ పాలనా వ్యవహారాలపై సమీక్షించారు. కొబ్బరికాయల వేలం హక్కుల వివరాలను తెలుసుకున్నారు. బకాయిల వసూళ్ల కోసం బాధ్యులకు నోటీసులు జారీ చేసిన రికార్డులను పరిశీలించారు. పంచాయతీ పాలనా వ్యవహారాల్లో రాజకీయ జోక్యం ఏమీ లేదని, వ్యక్తిగత కారణాలతోనే వెళ్లిన కార్యదర్శి స్థానంలో ఇతర గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఇక్కడ పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఎంపీడీవో తెలిపారు. రాజకీయ జోక్యం, ఒత్తిడి లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం, గ్రామాల అభివృద్ధిలో సమర్థమైన పాలన అందించేలా పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు.

పథకాలు అమలుచేయడంలో విఫలం

మునుగోడురూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పథకాలు అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ నాయకులు పి.గోపినాథ్, దర్శనం వేణుకుమార్ అన్నారు. మండలంలోని గూడపూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో అర్హులైన వారి నుంచి పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు గడుస్తున్నా ఏ ఒక్క పథకం కూడా పూర్తిగా అమలు చేయలేక నిర్బంధ పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, ఖమ్మంపాటి నరసింహ, వెంకన్న, వేముల శ్రీరంగం, మేడి పెద్దులు, అక్కెనపల్లి సతీష్, మనోహర్, అఖిల్, రాజు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ నాగరాజుకు ఘన నివాళి


నాగరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పోలీసులు, నాయకులు

కట్టంగూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): జానకీపురం వద్ద సిమీ ఉగ్రవాదుల దాడిలో అమరుడైన కానిస్టేబుల్ నాగరాజు వర్ధంతి శుక్రవారం నిర్వహించా రు. మండలంలోని అయిటిపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన నాగరాజు విగ్రహానికి శుక్రవారం పోలీసులు, రాజకీయ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగరాజు మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని రసూల్‌గూడానికి చెందిన నాగరాజు కాల్పుల్లో మృతి చెందాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, సతీష్, శంకర్, రఫీ, రవి, శ్రీనివాస్‌లతో పాటు చెవుగోని శ్రీమన్నారాయణ, చెవుగోని నాగరాజు, లతీఫ్‌ఖాన్, రహీం, లింగయ్య, రవి, సైదులు, నర్సింహ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయం వద్ద ముగిసిన వేలం

కనగల్, ఏప్రిల్ 4: (ఆంధ్రజ్యోతి) మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద శుక్రవారం వివిధ వస్తు సేకరణ విక్రయ హక్కులను ఏడాది కాలానికి కల్పించుటకు గాను అధికారులు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. వాహనాల బొట్టు పెట్టే హక్కులను దర్వేశిపురం గ్రామానికి చెందిన కె.వెంకటమ్మ రూ.6 లక్షల 90 వేలకు, కొబ్బరిచిప్పల సేకరణ హక్కులను త్రిపురారం మండలానికి చెందిన వి.సాంబయ్య రూ.5 లక్షల 50 వేలకు వేలం పాట దక్కించుకున్నారు. తలనీలాలు, చీరలు ఒడిబియ్యం సేకరణకు సరైన వేలం రానందున వాయిదా వేసామని ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈఓ జయరామయ్య తెలిపారు. వాయిదా పడిన వాటికి మరోసారి టెండర్ తేదిని ప్రకటిస్తామని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్య, నాగేశ్వర్‌రావ్, ఉపేందర్‌రెడ్డి, ఆంజనేయులు ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణ నాస్తి!

● నిరుపయోగంగా ఓపెన్ జిమ్‌లు

● అసౌకర్యాలు, అరకొర పరికరాలతో ఇబ్బందులు

● రూ. లక్షల ప్రజాధనం వృథా


నల్లగొండ పట్టణంలోని ఓపెన్ జిమ్

నల్లగొండటౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): యువతతో పాటు సాధారణ ప్రజలను వ్యాయామంపై అవగాహన పెంచడంతో పాటు వ్యాయామ పరికరాలను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు నిరుపయోగంగా మారిపోతున్నాయి. నిర్వహణ, పర్యవేక్షణ లోపం కారణంగా.. పరికరాలు తుప్పుపట్టి విరిగిపోతున్నాయి. పరికరాల్లో కూడా బేరింగ్స్ గ్రీజు, ఆయిల్ వంటివి వేయకపోవడం సరిగా పనిచేయడం లేదు. ఇక కొన్ని చోట్ల పరికరాలు దొంగల పాలవుతుంటే, ఇంకొన్ని చోట్ల అసాంఘిక కార్యకలాపాలకు ఓపెన్ జిమ్‌లు అడ్డాలుగా మారుతున్నాయి. లైట్లు, టా యిలెట్లు వంటి సౌకర్యాలు లేకపోవడంతో జనం ఓపెన్ జిమ్‌ల వైపు రాని పరిస్థితి ఏర్పడింది.

దశలవారీగా అన్ని పట్టణాల్లో ఏర్పాటు

వేలాది రూపాయలు చెల్లించి ప్రైవేట్ జిమ్‌కు వెళ్లలేని వారికి ప్రయోజనం కలిగేలా రాష్ట్రంలో 2018లో ఓపెన్ జిమ్‌లను అన్ని పట్టణాల్లో ఏర్పాటు జిమ్‌లను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల్లో ఉన్న పార్కులు, వాకింగ్ ట్రాక్స్ ప్రాంతాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. వీటిలో పరికరాల ఏర్పాటు, నిర్వహణను పూర్తిగా మునిసిపాలిటీలకే అప్పగించారు. మునిసిపాలిటీలు సివిల్ వర్క్స్, టైల్స్ వంటివి సిద్ధం చేస్తే కాంట్రాక్టర్లు వ్యాయామ పరికరాలు అమర్చారు.

అధునాతన పరికరాలతో...

ఓపెన్ జిమ్‌లో ఒక్కో చోట రూ.12 నుంచి రూ.30 లక్షల వరకు వెచ్చించి అధునాతన వ్యాయామ పరికరాలను అమర్చారు. పలుచోట్ల ఖరీదైన పరికరాలను ఏర్పాటు చేశారు. అబ్డామినల్ రైడర్, వర్టికల్ షోల్డర్ పుల్, లెగ్ ఎక్స్‌టెన్షన్, కర్ల్ మిషన్లు, షోల్డర్ ట్విస్టర్లు, పుల్ చైర్స్, చెస్ట్ పుష్ మిషన్లు వంటివి అమర్చారు. కొత్తలో యువకులతో పాటు నడి వయస్కులు, మహిళలు ఓపెన్ జిమ్‌కు వచ్చినా తర్వాత వాటి నిర్వహణ లోపం, యంత్రాలు పాడైపోవడంతో వారిలో ఆసక్తి తగ్గిపోయింది. దీంతో చాలా చోట్ల ఓపెన్ జిమ్‌లు పిల్లల ఆట స్థలాలుగా మారాయి.

నిర్వహణ బాధ్యత అంతంతే...

జిమ్ పరికరాల ఏర్పాటు, నిర్వహణ బాధ్యతలను టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించారు. కాంట్రాక్టులో పేర్కొన్న నిబంధనలను ప్రకారం పరికరాలు ఏర్పాటు చేసే కాంట్రాక్టర్లే ఐదేళ్ల వరకు నిర్వహణను కూడా చూడాల్సి ఉంది. పరికరాలు పాడైనా, తుప్పు పట్టినా సదరు కాంట్రాక్టర్లే కొత్తవి ఏర్పాటు చేయడమో, బాగు చేయడమో చేయాలి. కానీ ఇప్పటివరకు ఎక్కడా ఇది జరిగిన దాఖలాలు లేవు. అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. దీంతో ఓపెన్ జిమ్ మూణ్నాళ్ల ముచ్చటగానే మారిపోతున్నాయి. ఓపెన్ జిమ్‌ను స్థానిక యువత, అసోసియేషన్లకు గానీ అప్పగిస్తే మెరుగైన ఫలితం ఉంటుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఆ దిశగా కూడా తీసుకున్న చర్యలు లేవు.

పట్టించుకునే వారే కరువయ్యారు



భారీ ఖర్చుతో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. కానీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా, లేదా అని పట్టించుకునే వారు లేరు. జిమ్ పరికరాలు పాడైపోతున్నాయి. వెంటనే మరమ్మతులు చేయించాలి. కొన్నింటికి తరచూ గ్రీసు రాయాలి. ఈ క్రమంలో వాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సరిచేయాల్సిన బాధ్యత మునిసిపాలిటీలకు ఉంటుంది. అందుకు అవసరమైన నిధులు పురపాలక సంఘాల సాధారణ నిధుల నుంచి వెచ్చించాలి.

● జె. పురుషోత్తం, నల్లగొండ

పర్యవేక్షణ కొనసాగుతూనే ఉంది



ఓపెన్ జిమ్‌ల నిర్వాహణపై మునిసిపల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతూనే ఉంటుంది. ఈ జిమ్‌లను దశలవారీగా 2018 నుంచి ఏర్పాటు చేశాం. నిర్వహణ బాధ్యతలను చూసుకోవాల్సిన సదరు కాంట్రాక్టర్లకు కొన్ని చోట్ల మెయింటెనెన్స్ గడువు ముగిసిపోవడంతో మేజర్‌గా ఇబ్బందులు ఉన్న చోట తామే మరమ్మతులు చేయిస్తున్నాం. చిన్న సమస్యలైన గ్రీజు, ఇతరత్రా చిన్నచిన్న సమస్యలను సంబంధిత కాలనీ, వార్డు వాసులను నిర్వహించుకోవాల్సిందిగా సూచిస్తున్నాం.

● సయ్యద్ ముసాబ్ అహ్మద్, మునిసిపల్ కమిషనర్

చెడిపోతున్న పరికరాలు...

పట్టణంలోని గొల్లగూడ, ఫ్లైఓవర్ కింద, శివాజీనగర్ తదితర ప్రాంతాల్లో పరికరాలు దెబ్బతిన్నాయి. అనేక చోట్ల జిమ్‌ల నిర్వహణ లేక పరికరాలు చెడిపోతున్నాయి. జిమ్ రాత్రిపూట మందుబాబులకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోతున్నారు. కొన్నిచోట్ల ఏర్పాటు చేసిన ఓపెన్ జిములకు చాలామంది వస్తున్నారు. కానీ అధికారుల పర్యవేక్షణ లేక పరికరాలు దెబ్బతింటున్నాయి. కొన్నిచోట్ల లైట్లు, టాయిలెట్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

అన్ని హామీలను అమలుచేస్తాం


లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నాంపల్లి, చండూరు, కేతేపల్లి, నార్కట్‌పల్లి, చిట్యాలరూరల్, నల్లగొండ క్రైం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలుచేస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డు ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలనలో భాగంగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా పంపిణీ చేస్తు న్న సన్నబియ్యాన్ని ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుందని, దానికి సన్నబియ్యం పంపిణీనే నిదర్శనమని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్ధిదారులు అవి తినకుండా అమ్ముకునే వారని అలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వమే సన్నబియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు అందించనున్నట్లు పేర్కొన్నారు. సన్నబియ్యంతో పాటు నిత్యావసర పలు వస్తువులను ఉచితంగా చౌకధరల దుకాణాల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని సూచించారు. మండలంలోని గానుగుపల్లి గ్రామంలో బయటపడ్డ నకిలీ మద్యంపై ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, దానికి కారణమైన వారందరిని కఠినంగా శిక్షిస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ దేవాసింగ్, ఎంపీడీవో రామకృష్ణశర్మ, సింగిల్‌విండో చైర్మన్ గట్టపల్లి నర్సిరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్, నాయకులు ఏరెడ్ల సంజీవరెడ్డి, పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు, పానగంటి వెంకటయ్య, గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చండూరులో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ దశరథ, అధికారులు పాల్గొన్నారు.

●కేతేపల్లి మండలంలోని భీమారం, చీకటిగూడెం తదితర గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, కేతేపల్లి తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి వారు ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసయాదవ్, నాయకులు బొజ్జ సుందర్, బి.నరేందర్, మట్టి సాల్మన్, బి.రవీందర్, ఎస్.రామకృష్ణ, పుల్లయ్య, కె.కృష్ణ పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి, మాండ్ర తదితర గ్రామాల్లోని రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, మార్కెట్ డైరెక్టర్ దార యాదయ్య, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, దొండ రమేష్, భరత్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

● నల్లగొండ పట్టణంలోని అన్నెపర్తిలోని రేషన్‌షాపులో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏదుళ్ల శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పనస సైదులుగౌడ్ సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఏదుళ్ల నర్సిరెడ్డి, ఏదుళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి విగ్రహాల ఊరేగింపు

● నవమి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు


సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న గ్రామస్థులు

కేతేపల్లి, నకిరేకల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల నిర్వహణకు ఆలయాలు అందంగా ముస్తాబయ్యాయి. మండల పరిధిలోని భీమారం, కొర్లపహాడ్, కేతేపల్లి, బండపాలెం, చీకటిగూడెం, కొత్తపేట గ్రామాల్లో ప్రతి ఏటా శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం నవమి వేడుకల నిర్వహణకు ఆలయాలను సిద్ధం చేశారు. బండపాలెం గ్రామంలోని రాతిగుట్టపై వెలసిన సీతారామచంద్రుల కల్యాణోత్సవానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఇక్కడి ఆలయంలో కల్యాణం నిర్వహించేందుకు నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామం నుంచి దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను తీసుకురావడం ఆనవాయితీ. ఈ మేరకు శుక్రవారం నకిరేకల్ మండలం చందుపట్ల నుంచి సీతారామచంద్రుల ఉత్సవ విగ్రహాలను మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో కేతేపల్లి మండలంలోని బండపాలెం గ్రామానికి చేర్చారు. ఈ సందర్భంగా బండపాలెంలో మహిళలు దేవతామూర్తులకు భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు. వేద పండితులు దేవతాహ్వాన పూజలు నిర్వహించి దేవతామూర్తుల విగ్రహాలను స్థానిక గుట్టపై గల ఆలయంలోకి చేర్చారు. ఈ ఆలయంలో స్వామి కల్యాణోత్సవాలలో భాగంగా ఈ నెల 6న (ఆదివారం)ధ్వజారోహణం, బలిహరణం, గరుడవాహన సేవ, తీర్థప్రసాద గోష్ఠి, 7న నిత్యహోమం, బలిహరణం, 8న నిత్యహోమం, విశేష పూజలు, 9న నిత్యపూజలు, రథోత్సవం, 10న పూర్ణాహుతి, చక్రతీర్థం, దోపోత్సవం, 11న దేవతోద్వాసన, ఏకాంత సేవలు, ద్వాదశ ప్రదక్షిణలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


చిట్యాలలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, నార్కట్‌పల్లి, నల్లగొండ రూరల్, తిప్పర్తి, కనగల్, చిట్యాల రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేషంగౌడ్, మార్కెట్ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, నాయకులు వెంకటేశం, కృష్ణ, అయిలేష్ పాల్గొన్నారు.

● చిట్యాల మండలంలోని వట్టిమర్తిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. సన్నరకం ధాన్యాన్ని విక్రయించి రైతులు రూ.500 బోనస్‌ను పొందాలని సూచించారు.

● నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, నాయకులు భూపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, సత్తయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

● నల్లగొండ మండలంలోని తొరగల్, ఎండుప్పలపల్లి, నర్సింగ్‌బట్ల, ఖుదావన్‌పూర్, చిన్నసూరారం, ఖాజీరామారం గ్రామాల్లో నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి, డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ముషంపల్లి, రసూల్‌పురం, గుండ్లపల్లి, కంచనపల్లి గ్రామాల్లో గొల్లగూడ పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నంరాజు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తవిటి కృష్ణయ్య, డైరెక్టర్లు వెంకటరెడ్డి, హాశం, రుద్రాక్షి వెంకన్న పాల్గొన్నారు.

● తిప్పర్తి మండల పరిధిలోని జంగారెడ్డిగూడెం, గడ్డికొండారం, రామలింగాలగూడెం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్‌తో కలిసి తహసీల్దార్ పరశురాం ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఎం పాల్గొన్నారు.

● కనగల్ మండలంలోని పలు గ్రామాల్లో డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి ప్రారంభించారు.

మే 1 నుంచి టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు వేసవి శిక్షణ

నల్లగొండ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 1 తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు 42 రోజుల పాటు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు వేసవి శిక్షణా శిబిరం జిల్లా కేంద్రంలోని డైట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు డీఈవో బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి శిక్షణలో డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కర్ణాటక / హిందుస్థానీ వుడ్‌వర్క్ కోర్సులకు ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 17 నుంచి 29వ తేదీ వరకు అభ్యర్థులు తమ దరఖాస్తులను డీఈవో కార్యాలయంలో గల కోర్సు ఇన్‌చార్జికి అందజేయాలని తెలిపారు.


ప్రజాసేవే పరమావధిగా పోలీసుల సేవలు

● 12వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగు వెంకన్న


చిన్నారులకు నిత్యావసర వస్తువులు అందిస్తున్న 12వ బెటాలియన్ పోలీసులు

నల్లగొండ క్రైం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ప్రజాసేవే పరమావధిగా పోలీస్‌శాఖ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సేవలందిస్తుందని 12వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగు వెంకన్న అన్నారు. అన్నెపర్తి 12వ బెటాలియన్ కమాండెంట్ వీరయ్య ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని పానగల్‌లో ఉన్న చారుమతి చైల్డ్‌కేర్‌లోని చిన్నారులకు శుక్రవారం నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవతో పాటు విపత్తులు వచ్చిన సమయంలో కూడా ముందుంటామని, పేద పిల్లలను ఆదుకునేందుకు తమ వంతుగా కమాండెంట్ వీరయ్య ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో పేదలతో పాటు అనాధ చిన్నారులకు, ఆపదలో ఉన్న వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు ప్రవీణ్‌కుమార్, యుగంధర్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, చైల్డ్‌కేర్ నిర్వాహకులు, చిన్నారులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి : రాజగోపాల్‌రెడ్డి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): చండూరు మునిసిపాలిటీలో నిర్వహిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడులోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో శుక్రవారం చండూరు మునిసిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు, రోడ్డు విస్తరణ పనుల్లో ఆస్తులు కోల్పోతున్న బాధిత యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులను నిర్దేశించిన ప్రకారం పూర్తి చేయకుండా అలసత్వం ప్రదర్శిస్తే సహించబోనని హెచ్చరించారు. పట్టణంలో నిర్వహించిన 400 మీటర్ల రోడ్డు విస్తరణ పనులు, చండూరు పరిధిలో 2కిలోమీటర్ల వరకు కాకుండా 6 కిలోమీటర్ల పొడవున రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. పనుల్లో నాణ్యతతో పాటు నిబంధనలు పాటించాలని అన్నారు. సమావేశంలో చండూరు కమిషనర్ మున్వర్ అలీ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

గోపాలాయపల్లి దేవస్థానం ఈవోగా వెంకట్‌రెడ్డి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం ఈవోగా చిట్టెడి వెంకట్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రాచకొండ శివాలయం ఈవోగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఇంతకాలం ఇక్కడ ఎఫ్ఏసీ ఈవోగా బాధ్యతలు నిర్వహించిన నాగిరెడ్డి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో మూలవిరాట్ వద్ద పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డితో కలిసి ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

సమానహక్కుల కోసం పోరాడిన జగ్జీవన్‌రాం

నల్లగొండ క్రైం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): సామాజిక సమానత్వం, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడిన మహనేత బాబుజగ్జీవన్‌రాం అని మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అన్నారు. శుక్రవారం కళాశాలలో జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. జగ్జీవన్‌రాం జయంతిని దేశం అంతటా సమతా దివస్, సమానత్వ దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో పీవోలు సరిత, చైతన్య, సుధ, అమరావతి, అధ్యాపకులు సాలయ్య, కొమ్ము నరేష్, రాజారాం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ చిత్రపటానికి టీచర్ల క్షీరాభిషేకం

కనగల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ 2008 కాంట్రాక్ట్ టీచర్లు శుక్రవారం కలెక్టరేట్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఉద్యోగం కోసం ఎదురుచూసిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీచర్లుగా నియమకం చేసిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అమరలింగాచారి, పరీద్, విజయ్‌కుమార్, రజని, మరియా, వెంకటేశ్వర్లు, నర్సింహ్మా, శ్రీదేవి, హరిదీప్, కరుణశ్రీ, శ్రీదేవి, లింగానాయక్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	18004251442
యాదాద్రి	1800 425 7106
సూర్యాపేట	1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.152	225	255
సూర్యాపేట	రూ.170	240	270
నల్లగొండ	రూ.142	206	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.5 . కనిష్ఠం 23.0



జోరుగా ఐపీఎల్ బెట్టింగ్‌లు

- జోరుగా క్రికెట్ పందేలు
- మ్యాచ్‌కు ముందు నుంచే జయాపజయాలపై బెట్టింగ్‌లు
- రూ.100 నుంచి రూ.లక్షలు..
- ఆర్థికంగా నష్టపోతున్న యువకులు, అభిమానులు

క్రికెట్ అభిమానులకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ పండుగలాంటది. రెండు నెలల పాటు చిన్నా పెద్దా తేడా లేకుండా క్రికెట్ పోటీలపై అందరూ ఆసక్తి కనబరుస్తుంటారు. దీనిని ఆసరాగా చేసుకుని ముఠాలు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నాయి. మొన్నటి వరకు పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్ దందా ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు చేరుకుంది. సూర్యాపేట, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, హుజూర్‌నగర్, భువనగిరి వంటి పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ ఆన్‌లైన్, సెల్‌ఫోన్ల ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు.

వివరాలు 6లో



కూరగాయల సాగు అంతంతే



- క్రమంగా పడిపోతున్న విస్తీర్ణం
- ప్రతిపాదనలకే పరిమితమవుతున్న ప్రణాళికలు
- కొత్తగా సాగును ప్రోత్సహించని ప్రభుత్వం
- నిధుల కొరతతో దృష్టిసారించని అధికారులు
- 90శాతం బిందు సేద్యం అమలయ్యేనా?

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా క్రమంగా కూరగాయల సాగు తగ్గుతుండటంతో మార్కెట్‌లో ధరల్లో హెచ్చు తగ్గులు ఉంటున్నాయి. ఏదో రెండు కూరగాయల ధరలు తగ్గడం తప్ప, మిగతా కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రస్తుతం వేసవి కావడంతో ఉమ్మడి జిల్లాలో కూరగాయల సాగులేక ధరలు మండుతున్నాయి. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● ఆంధ్రజ్యోతి, నల్లగొండ



నల్లగొండ జిల్లా దేవరకొండలో సాగవుతున్న టమాట

ఉమ్మడి జిల్లాలో కూరగాయల సాగు తగ్గడంతో ఇతర జిల్లాల నుంచి వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. దీంతో ధరలు మండుతున్నాయి. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా సరిహద్దుల్లో కూరగాయల సాగును ప్రోత్సహించాలని గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వమూ నిర్ణయించినా, ఆ తర్వాత దీన్ని పక్కన పెట్టాయి. కూరగాయల సాగు పెరిగితే హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలకు ఎగుమతి చేయవచ్చని భావించినా అది కార్యరూపం దాల్చలేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఏటా కూరగాయల సాగు తగ్గుముఖం పడుతోంది. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువు అవడంతో రైతులు కూడా కూరగాయలకు బదులు వరి, పత్తి, ఇతర పంటల సాగుకు మొగ్గుచూపుతున్నారు. ఆరేళ్ల క్రితం వరకు ఉమ్మడి జిల్లాల్లో సుమారు 42వేల ఎకరాల్లో కూరగాయలు సాగు కాగా, ప్రస్తుతం 12,392 ఎకరాలకు పడిపోయింది. ఉమ్మడి జిల్లా ప్రజల అవసరాలకు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుంటుండటంతో

మిగతా 7వ పేజీలో...

ఉమ్మడి జిల్లాలో కూరగాయల సాగు.. (ఎకరాల్లో)

కూరగాయ	నల్లగొండ	యాదాద్రి	సూర్యాపేట
టమాట	1,250	1,170	1,160
దోస	1,160	990	950
బెండ	770	650	730
బీర	290	180	170
కాకర	152	142	148
చిక్కుడు	135	127	128
పాలకూర	530	680	880
మొత్తం	4,287	3,939	4,146

● సాగుకు ప్రోత్సాహం కరువు

ప్రభుత్వ సబ్సిడీతో పాటు విత్తనాలు, ఎరువులు సరఫరా చేసి ప్రోత్సహిస్తే రైతులు కూరగాయల సాగుకు ఉత్సాహం చూపేవారు. ప్రభుత్వం ప్రస్తుతం దీర్ఘకాలిక ఆదాయం వచ్చే ఆయిల్‌పాం సాగును ప్రోత్సహిస్తుండడంతో రైతులు అధికంగా వీటి సాగుకే మొగ్గుచూపుతున్నారు. మారుమూల ప్రాంతాల్లో ఏదో ఒక గ్రామంలో కొద్దిపాటి భూముల్లో మాత్రమే కూరగాయలు సాగవుతున్నాయి. అదికూడా అరకొర నీటి వసతులు ఉన్న రైతులు మాత్రమే వీటిని సాగు చేస్తుండగా, నీరు నిల్వలు పుష్కలంగా ఉన్న వారు మాత్రం వరి సాగు చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సరిహద్దులోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెద్ద మొత్తంలో కూరగాయల సాగు ప్రోత్సహిస్తామని ప్రకటించినా, ఇప్పటివరకు ప్రణాళికలు కార్యరూపం దాల్చలేదు. ఇదిలా ఉంటే 90శాతం రాయితీపై కూరగాయల నారు ఇస్తామని అధికారులు పేర్కొంటుండగా, ఈ నారును హైదరాబాద్‌లోని జీడిమెట్లకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది.

కొనుగోళ్లలో జాప్యంపై రైతుల ఆగ్రహం

● రహదారిపై రాస్తారోకో

వేములపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మిల్లర్లు సిండికేట్‌గా మారి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళనతో రోడ్డెక్కారు. మండల పరిధిలో సుమారు 18 రైస్‌మిల్లులు ఉండగా కొందరు మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, అది కూడా ధర తగ్గించారని రైతులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి నుంచే ఒక్కో మిల్లు వద్ద సుమారు 50 ధాన్యం ట్రాక్టర్లుకు పైగా నిలిచి ఉండగా మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన రైతులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, అర్ధరాత్రి నుంచే మిల్లుల వద్దకు ధాన్యం ట్రాక్టర్లతో రాగా, మిల్లర్లు సిండికేట్‌గా మారి లేనిపోని కొర్రీలు చెబుతూ ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. క్వింటా ధాన్యాన్ని రూ.2,150 నుంచి రూ.2,250కు మాత్రమే చెల్లిస్తామని చెబుతున్నారని, మరికొందరు మిల్లుల్లో ధాన్యం నిల్వలు ఉన్నాయంటూ దిగుమతి చేసుకోవడం లేదని రైతులు వాపోయారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించకుండా మిల్లులపైనే ఆధారపడుతుండడంతో వారి అవసరాన్ని మిల్లర్లు ఆసరా చేసుకొని ధర తగ్గిస్తున్నారు. కాగా, రైతుల రాస్తారోకోతో నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై సుమారు 10నిమిషాల పాటు వాహనాలు నిలిచాయి. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ పీఎన్‌డీ.ప్రసాద్, ఎస్‌ఐ డి.వెంకటేశం కసిఐ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. కొందరు మిల్లర్లు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో రాస్తారోకో విరమించారు.





రైతుల రాస్తారోకోతో రహదారిపై నిలిచిన వాహనాలు, రైతులతో మాట్లాడుతున్న సీఐ పీఎన్‌డీ.ప్రసాద్

తరలి వస్తున్న ధాన్యం, తగ్గుతున్న ధర

జిల్లాలో మూడు రోజులుగా వాతావరణ పరిస్థితులు మారడం, ఆకాశంలో మబ్బులు కమ్ముతుండటం, అక్కడక్కడ చిరు జల్లులు కురుస్తుండడంతో రైతులు ఆందోళనతో పంట నూర్పిడి చేస్తతన్నారు. దీంతో రెండు రోజులుగా భారీగా ధాన్యం వస్తుండటంతో మిల్లర్లు సిండికేట్‌గా మారి ధర ఒక్కసారిగా తగ్గించి రూ.2,150 నుంచి రూ.2,300 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింట్లు, కావేరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ హెచ్ఎంటీలను తీసుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2,320 పొందలేకపోవడమే గాక, ధాన్యాన్ని మిల్లర్ల వద్ద విక్రయిస్తుండటంతో బోనస్‌ను కూడా రైతులు నష్టపోతున్నారు.

పట్టించుకోని అధికారులు

యాసంగి సీజన్ పంట నూర్పిడి ప్రారంభమై 15రోజులు గడిచినా అధికారులు మాత్రం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు మిల్లర్లను ఆశ్రయిస్తున్నారు. మిల్లర్లు సిండికేట్‌గా మారి ధరను భారీగా తగ్గించినా రెవెన్యూ, వ్యవసాయ అధికారులు మాత్రం అటువైపు చూడటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోతుంది

● నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





సమావేశంలో పాల్గొన్న కలెక్టర్(ఇన్‌సెట్‌లో) కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉత్తమ్

నల్లగొండ టౌన్, ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టామని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దేశ చరిత్రలోనే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందన్నారు. అలాంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ పథకంలో 80శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలు లబ్ధి పొందనున్నారని, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి విస్తృతమైన ఆదరణ లభించడం ఆనందదాయకమన్నారు. ఇప్పటికే కొన్నిజిల్లాల్లో 99శాతం మేర పూర్తి కాగా, మరికొన్ని జిల్లాల్లో పంపిణీని వేగవంతం చేస్తున్నారన్నారు. అదే సమయంలో అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, బియ్యం సరఫరాకు సరిపడా రవాణా వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇళ్లలో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతాల్లోకి తీసుకపోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని, చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. అంతేగాకుండా అర్హులైన నిరుపేదలందరికీ త్వరలోనే తెల్లరేషన్‌కార్డుల మంజూరు ఉంటుందన్నారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఇలాత్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల ఇన్‌చార్జి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

గాలి ప్రయాణాలు.. గాలి చేష్టలు

● మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి జగదీష్‌రెడ్డి

నల్లగొండ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులవి గాలి ప్రయాణాలు.. గాలి చేష్టలు తప్ప ప్రజలు, రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు సాయంత్రం రివ్యూలకు ఆలస్యం అవుతుందని హెలికాప్టర్ వేసుకుని గాలి ప్రయాణాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నల్లగొండ కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తలాగా వ్యవహరిస్తున్నారని, ఒక ఐఏఎస్ అధికారి ఈ విధంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ వారు ఏదైనా పనిపై వెళితే స్పందించడం లేదన్నారు. అదే విధంగా నల్లగొండ ఎస్పీకి కింది స్థాయి అధికారులపై ఏ మాత్రం నియంత్రణ లేదని, వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కేసులు పెడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో 2014కంటే ముందు ఉన్న దుర్భిక్షం మళ్లీ నెలకొందని, కాంగ్రెస్ వచ్చాక కరువు ఏర్పడిందన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం స్వర్ణయుగంగా ఉండేదని, 2017 నాటికి 40లక్షల టన్నుల ధాన్యం దేశానికి అందించిందన్నారు. ఇప్పటివరకూ రుణమాఫీ 30శాతం మాత్రమే అయిందని, రైతు భరోసాపై ప్రభుత్వం దాగుడుమూతలు ఆడుతుందన్నారు. రైతులను మిల్లర్లు, దళారులు కలిసి నట్టేట ముంచుతున్నారన్నారు. సన్న ధాన్యానికి బోనస్ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించే వారిపై కేసులు పెడితూ భయపెడుతున్నారన్నారు. సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, నిరంజన్‌వలీ, మందడి సైదిరెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, భువనగిరి దేవేందర్, నలగాటి ప్రసన్నరాజు, అయితగోని యాదయ్య, మారగోని గణేష్, తండు సైదులు గౌడ్, జాన్‌శాస్త్రి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవతలకొండ దేవరకొండ

● శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్



వేడుకల్లో పాల్గొన్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): దేవతలకొండగా దేవరకొండకు పేరుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండలోని మద్దెలమ్మ దేవాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన మైసమ్మతల్లి విగ్రహాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. దేవరకొండలో యాదవసంఘం ఆధ్వర్యంలో మైసమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించుకోవడం అభినందనీయమన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని, ప్రజలంతా సుఖ, సంతోషాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మైసమ్మతల్లిని మొక్కుకున్నట్లు గుత్తా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలిసి మద్దెలమ్మతల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు నల్లగాసు జాన్‌యాదవ్, నల్లగాసు విజయ్‌కుమార్, నక్క వెంకటేష్ యాదవ్, మల్లయ్య యాదవ్, సిరాజ్‌ఖాన్, డాక్టర్ వేణుధర్‌రెడ్డి, జాల నర్సింహారెడ్డి, పల్లా నర్సింహరెడ్డి, ఆలంపల్లి నర్సింహ, ప్రధాన అర్చకులు ప్రవీన్‌కుమార్‌శర్మ, వెంకటచారి పాల్గొన్నారు. దేవరకొండ సీఐ నర్సింహులు ఆధ్వర్యంలో పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు.

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి దేవరకొండలో నూతనంగా నిర్మించిన యాదవసంఘం భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. యాదవులు ఎంతో కష్టపడి శ్రమను నమ్ముకొని అంచెలంచెలుగా ఎదిగినట్లు గుర్తు చేశారు. యాదవులు రాజకీయంగా వృద్ధిలోకి వచ్చి ఆర్థికంగా బలోపేతంకావాలన్నారు. అనంతరం యాదవసంఘం పట్టణ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో యాదవసంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, పట్టణ యాదవసంఘం అధ్యక్షుడు నల్లగాసు విజయ్ యాదవ్, నక్క వెంకటేష్‌యాదవ్, ఎల్‌వి.యాదవ్, నర్సింహయాదవ్, నేతాళ్ల వెంకటేష్, ఆలంపల్లి నర్సింహ, పల్లా నర్సింహరెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు 'రాజీవ్ యువ వికాసం' వరం

● కలెక్టర్ ఇలాత్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

కనగల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగులకు వరమని, అర్హులైన ప్రతీఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలాత్రిపాఠి కోరారు. శుక్రవారం మండలంలోని జీ.ఎడవల్లి గ్రామంలో రాజీవ్ యువ వికాస పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. స్వయం ఉపాధి, రుణ సదుపాయం కోసం అర్హులైన నిరుద్యోగులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ దరఖాస్తుతోపాటు రేషన్‌కార్డు కాపీలను జతచేయాలన్నారు. రేషన్‌కార్డులేని వారు మాత్రమే కుల, ఆదాయ ధ్రువపత్రాలను అందజేయాలన్నారు. కాగా కుల, ఆదాయ పత్రాలకు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి 24గంటల వ్యవధిలో సదరు పత్రాలను అందజేయాలని తహసీల్దార్ పద్మను కలెక్టర్ ఆదేశించారు. స్వయం ఉపాధికింద రూ.50వేల నుంచి రూ.4లక్షల వరకు రుణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. అంతకుముందు నిరుద్యోగులు వ్యక్తం చేసిన పలు సందేహాలకు అధికారులు నివృత్తి చేసి తగు సూచనలు చేశారు. అనంతరం జీ.ఎడవల్లి కొత్త చెరువు అలుగును కలెక్టర్ పరిశీలించారు. అలుగు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాన్యానాయక్, మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్‌రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవయ్య, ఎంపీడీవో జయరాం, మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, ఎంపీవో సుమలత, ఆర్ఐ సుమలత, ఏపీవో సుధాకర్, కార్యదర్శి ఖాసీం, తదితరులున్నారు.

టీబీ ప్రమాదకరమైన అంటువ్యాధి

● జిల్లా టీబీ నివారణాధికారి కల్యాణ్ చక్రవర్తి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): టీబీ ప్రమాదకరమైన అంటువ్యాధి అని జిల్లా టీబీ నివారణాధికారి కల్యాణ్ చక్రవర్తి అన్నారు. టీబీ నిర్ధారణలో జాప్యం జరిగితే వ్యాధి తీవ్రత పెరిగే ప్రమాదముందన్నారు. నార్కట్‌పల్లిలోని కామినేని వైద్య విద్యాకళాశాలలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన అధునాతన ట్రూనాట్ టీబీ నిర్ధారణ యంత్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ తరహా యంత్రాలు గ్రామీణ ప్రాంతాల్లో బాధిత ప్రజలకు వ్యాధి నిర్ధారణ చేసి, సత్వర చికిత్స అందించేందుకు దోహదపడతాయన్నారు. ఈ పరికరంతో ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, సాధారణ పరీక్షలతో పోలిస్తే వేగంగా విశ్వసనీయంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ పీవీ రామ్మోహన్, ట్రూనాట్ పరికరం మెడికల్ ఆఫీసర్ సమియుద్దీన్, సిబ్బంది రవి ప్రసాద్, అజయ్, సైదులు, నవనీత, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసేలా మిల్లర్లకు ప్రభుత్వం సూచించాలని టీడీపీ ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు పోగుల సైదులు గౌడ్ కోరారు. సేవమాత్రంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి):పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలనిఎస్ఐ యాదయ్య తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి సాయింత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో జాబ్‌మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం సెల్ నంబరు 8712670230కు సంప్రదించాలని ఆయన కోరారు.

నిడమనూరు ఎస్ఐగా సురేష్



నిడమనూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఉప్పు సురేష్ నియమితులయ్యారు. ఈమేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన గోపాల్‌రావును ఐజీ కార్యాలయానికి అటాచ్ చేయగా, ఆయన స్థానంలో నకిరేకల్ ఎస్ఐగా ఉన్న సురేష్‌ను ఇక్కడికి బదిలీ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐను పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు అభినందించారు.

తవక్లాపూర్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులు

డిండి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో తవక్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సీట్లు సాధించి సత్తాచాటారు. 5వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. సీట్లు పొందినవారిలో వై.మానస, కె.యోచన, ఎ.దీక్షిత, జె.లాస్య, పార్థు, హర్షిణి ఉన్నారు. హెచ్ఎం డి.రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

డిండి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): అమరుల ఆశయ సాధనకు కమ్యూనిస్టులు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకులు కుంభం రాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, ఎండి.మైనొద్దిన్, కోటయ్య, శ్రీరామదాసు కనక చారి, బొల్లే శైలేజ్, బొడ్డుపల్లి రవీందర్‌శర్మ, వలమాల ఆంజనేయులు, గిరమోని శ్రీను, ఎండి.జమీల్ పాల్గొన్నారు.

జోరుగా నకిలీ మద్యం, సారా విక్రయాలు

● బీదర్, ధూల్‌పేట నుంచి స్పిరిట్, సారా సామగ్రి సరఫరా ● వారంతపు సంతలు, బెల్టుషాపులే టార్గెట్!



చందంపేట మండలంలో బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు (ఫైల్)



నాంపల్లి మండలంలో పట్టుబడిన నకిలీ మద్యం (ఫైల్)

దేవరకొండ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): దేవరకొండ డివిజన్‌లో నకిలీ మద్యం, సారా తయారీ జోరుగా కొనసాగుతోంది. దేవరకొండ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో నాంపల్లి మండలం గానుగుపల్లిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయడంతో నకిలీమద్యం తయారీ గుట్టు వెలుగులోకి వచ్చింది. సారా తయారీకి ఉపయోగించే బెల్లం పౌడర్ బీదర్ నుంచి రవాణా అవుతుండగా, నకిలీ మద్యం తయారీకి ఉపయోగించే స్పిరిట్ హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి ముడిసరుకు రవాణా అవుతున్నట్లు అధికారులు ఇప్పటికే నిర్ధారించారు.

జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడంతో గానుగపల్లిలో పండ్లవ్యాపారి రమేష్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో నకిలీ మద్యం పట్టుబడి ంది. 1,500 లీటర్ల స్పిరిట్, నకిలీ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొంతకాలంగా నాంపల్లి, చండూరు ప్రాం తాల్లో వ్యవసాయ క్షేత్రాల్లో నకిలీ మద్యం ముఠా త యారు చేసి జిల్లాలోని మేజర్ సంతలైన కొండమల్లేపల్లి, రంగారెడ్డి జిల్లా యాచారం సంతకు మద్యాన్ని రవాణా చేస్తున్నట్లు సమాచారం. అలాగే బెల్ట్ దుకాణాల్లో కూడా నకిలీ మద్యాన్ని విక్రయించి సొమ్ము చేసుకోవాలని ప్రణాళిక రూపొందించుకున్నట్లు వినికిడి.

ఏది అసలో, ఏది నకిలీయో తెలియని పరిస్థితి

గానుగుపెల్లిలో నకిలీ మద్యం పట్టుబడడంతో డివిజన్ పరిధిలోని బెల్ట్ దుకాణాల్లో విక్రయిస్తున్న మద్యం ఏది అసలో, ఏది నకిలీయో తెలియని పరిస్థితి నెలకొంది. నకిలీ మద్యం తయారీదారులు ముఠాగా ఏర్పడి డివిజన్ పరిధిలోని చండూరు, కనగల్, నాంపల్లి, గుర్రంపోడు, కొండమల్లేపల్లి, మర్రిగూడ మండలాల్లోని గ్రామాల్లో బెల్ట్ దుకాణాల్లో లూజ్ సేల్స్ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకునే క్రమంలో పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం. నాంపల్లి మండలంలో కొంతకాలంగా నకిలీ మద్యం తయారవుతున్నప్పటికీ ఎక్సైజ్ పోలీస్ అధికారులకు తెలియకపోవడం పలువురిని విస్మయానికి గురవుతున్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసేంతవరకు నకిలీ మద్యం తయారవుతున్న విషయం వెలుగులోకి రాకపోవడంతో స్థానిక అధికారులపై జిల్లా పోలీస్, టాస్క్‌ఫోర్స్ అధి కారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు నకిలీ మద్యం తయారీలో కీలక పాత్ర పోషిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. నకిలీ మద్యం విక్రయిస్తూ పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నవారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దాడులు చేస్తున్న కనిపించని ప్రతిఫలం

దేవరకొండ ఎక్సైజ్ పోలీసులు, పోలీసులు, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేస్తున్నప్పటికీ సారా తయారీ, రవాణాకు అడ్డుకట్టా పడడం లేదు. 2024 జనవరి నుంచి ఇప్పటి వరకు దేవరకొండ ఎక్సైజ్ పోలీసులు బెల్లం ఫౌడర్, పటిక రవాణా చేస్తున్న 75 వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేయగా, 697 మంది సారా విక్రయదారులపై కేసు నమోదు చేశారు. 2వేల లీటర్లకుపైగా సారా సీజ్ చేశారు. సారా విక్రయం మంచి లాభ దాయకంగా ఉండడంతో యథేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. లీటర్ సారా తయారీకి రూ.50వరకు ఖర్చు అవుతుండగా రూ.150 నుంచి 200 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం

నకిలీ మద్యంపై విచారణ కొనసాగుతుంది

సారా విక్రయదారులపై నిఘా ఏర్పాటు చేశాం. దేవరకొండ సర్కిల్ పరిధిలో సారా తయారీ ఉపయోగించే బెల్లం ఫౌడర్, పటికలను రవాణా చేస్తున్న ముఠాపై కేసులు నమోదు చేస్తున్నాం. నాంపల్లి మండలంలో నకిలీ మద్యంపై తయారీపై కూడా విచారణ కొనసాగుతోంది.

శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ,దేవరకొండ

సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కొండమల్లేపల్లి : సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి, చింతపల్లి, పెద్ద అడిశర్లపల్లి ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీని రేషన్‌కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి చింత పల్లి మండలకేంద్రాల్లో శుక్రవారం లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. అనంతరం కొండమల్లేపల్లి పట్టణంలోని దేవరకొండ రోడ్డులో రూ.15లక్షల ఎనర్జీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబి య్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా రాష్ట్రంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కొండమల్లేపల్లిలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీవో బాలరాజురెడ్డి, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, టీడీ ప్రశాంత్, డీటీసీఎస్ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ధూళిపాల వేణుధర్‌రెడ్డి, నాయకులు ఎంఏ.సిరాజ్ ఖాన్, దూదిపాల శ్రీధర్‌రెడ్డి, ఉ ట్కూరి వేమన్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేంధర్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. చింతపల్లి కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ రమాకాంత్‌శర్మ, మాల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతం అలివేలూసంజీవరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ ఎంపీపీ కొండూరి భవానీ పవన్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు. పెద్దఅడిశర్లపల్లి కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి, యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల కొండలు యాదవ్, మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్‌రెడ్డి, తేరా సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మాధవి, డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోల్లు గోవింద్ పాల్గొన్నారు

చెక్కుల పంపిణీ



హాలియాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న వెంకట్‌రెడ్డి

చింతపల్లి, పెద్దఅడిశర్లపల్లి మండలాల్లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే బాలునాయక్ లబ్ధిదారులకు అందజేశారు.

● అడవిదేవులపల్లి : మండలంలోని గోన్యాతండాలో సన్న బియ్యం పంపిణీని తహసీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాలునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, రేషన్‌డీలర్లు నాగేశ్వర్‌రావు, దేశ్యానాయక్, నాయకులు కొర్ర అశోక్‌నాయక్, మంగ్తా నాయక్, వినోద్, రాంబాబు పాల్గొన్నారు.

● హాలియా: మండలంలోని నాయుడుపాలెంలో సన్న బియ్యం పంపిణీని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తలగంశెట్టి విజయరామరావు, మాజీ ఎంపీటీసీ రమావత్ సర్దార్‌నాయక్, ముడావత్ లక్ష్మణ్‌నాయక్, కందుల మదన్‌రెడ్డి పాల్గొన్నారు.

● నాగార్జునసాగర్ : సాగర్ హిల్‌కాలనీ, పైలట్ కాలనీల్లో సంఘమిత్ర వద్ద సన్నబియ్యం పథకాన్ని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘమిత్ర స్టోర్ ఇన్‌చార్జి వెంకటయ్య, శ్రీను, నాయకులు బాలాజీ నాయక్, జంగయ్య, మంగ్త, చిన్ని, జనార్దన్, యోహాన్, భాను, ఖాసీం, వేణు, సైదమ్మ పాల్గొన్నారు.

● మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హనుమాన్‌పేటలో సన్నబియ్యం పంపిణీని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో కుప్పాల సుబ్బారావు, పసుపులేటి శివ, గోవర్ధనాచారి, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



చింతపల్లి : గొడుకొండ్లలో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పా ట్లు పూర్తి చేసినట్లు శ్రీరామమందిర ఆలయ అధ్యక్షుడు తల్లం అశోక్ తెలిపారు. స్థానిక పెద్దబజార్‌లోని శ్రీరామమందిరంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆది వారం ప్రారంభమయ్యే ఉత్సవాలు 10న ముగియనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రంగా లింగయ్య, రేపాల అంతయ్య, కుక్కడపు రాంమూర్తి, జయిని రాజు, గందం శ్రీనివాస్ చంద్రశేఖర్, మల్లయ్య, కిరణ్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని రెడ్డికాలనీ రామాలయం, హనుమాన్‌పేట సీతారామాంజనేయస్వామి, సీతారాంపురంలోని రామాలయాల్లో నవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

రాములోరి కల్యాణానికి ఆలయాలు ముస్తాబు

చింతపల్లి : శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఈ నెల 6న నిర్వహించే కల్యాణోత్సవానికి శుక్రవారం నిర్వాహకులు ఆలయాలను ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలను వివిధ రకాల కాంతులు వెదజల్లే దీపాలు అలంకరించారు. తరలివచ్చే భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటి నిర్వహకులు తెలిపారు.

బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గొడుకొండ్లలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 5 నుంచి 8 వరకు నిర్వహించనున్న సీతారాముల బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ అంగిరేకుల గోపాల్ మాట్లాడుతూ ఉత్సవాలకు అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్, మాజీ సర్పంచి అంగిరేకుల గోవర్ధన్, వూరె లక్ష్మణ్, మాస భాస్కర్, పి.కృష్ణ, గ్యార పోషయ్య, బాదేపల్లి నిరంజన్ గౌడ్, ధర్మకర్తలు రాంమోహన్, జంగయ్య, యాదయ్య పాల్గొన్నారు.

డీటీఎఫ్ విద్యా సదస్సు విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): జాతీయ విద్యా విధానం-2020 ద్వారా కేంద్రం ప్రభుత్వం విద్యారంగాన్ని గుప్పెట్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తోందని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. ఈ నెల 5న డీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మన్నారాయణ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న విద్యాసదస్సు డీటీఎఫ్ నేతలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్న సదస్సులో ఉపాధ్యాయులు, ప్రజాస్వామిక వాదులు, వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొనాలని కోరారు. వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, విరసం సీనియర్ నాయకులు సి.ఎస్.ఆర్.ప్రసాద్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్‌రావు, గోపి, మండల బాధ్యులు సయ్యద్ బాబా, బి.సైదులు, బి క్షమయ్య, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రామయ్య పాల్గొన్నారు.



విద్యాసదస్సు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సుబ్బారావు, తదితరులు

వ్యవసాయ కళాశాల ఎక్కడికీ తరలిపోలేదు

● హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

హాలియా,ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): త్రిపురారంమండలం కంపసాగర్‌నకు మంజూరైన వ్యవసాయ కళాశాల ఎక్కడికి తరలిపోలేదని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి క్రమశిక్షణగా ఉండలేరా అనే అంశాన్ని ప్రస్తావిస్తూ మాజీ ఎమ్మెల్యే భగత్ విమర్శించడం వాస్తవ పరిస్థితి లోపించడమేనన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తకు ప్రాణపాయ స్థితిలో ఉండడంతో స్థానిక ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారన్నారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి ఆవ్యక్తికి సాయం చేయడం కోసం మాత్రమే సమీక్ష నుంచి ఎమ్మెల్యే జైవీర్ లేచారని తెలిపారు. తర్వాత సీఎంకు ఇదే విషయాన్ని వివరించారని ఇవి ఏవీ తెలియని మాజీ ఎమ్మెల్యే అనవసరంగా మాట్లాడడం సరికాదన్నారు. అప్పట్లో మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి వ్యవసాయ కళాశాల తేవడానికి అనేక మంది కబ్జాలో ఉన్న పొలాన్ని సేకరించి అక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కమీషన్ల కోసమే పనులు చేస్తున్నారని విమర్శించడం ఎంత వరకు భావ్యమన్నారు. కాళేశ్వరం కట్టిన కేసీఆర్ కూడా కమీషన్ల కోసమే కట్టాడా అని చెప్పాలన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వ్యవసాయ కళాశాల హాజూర్‌నగర్‌కు తరలిపోలేదని అక్కడ మరో కొత్త కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్, డీసీసీ కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, త్రిపురారం మండలాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బిట్టు రవికుమార్, నకిరేకంటి సైదులు, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ పద్మకు ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి నివాళి



పద్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి

వేములపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప ర్పంచ్ అమిరెడ్డి పద్మ ఇటీవల మృతి చెందారు. దీంతో ఆమె చిత్ర పటానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస మడలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల నవీన్‌రెడ్డి, కట్టా మల్లేష్‌గౌడ్, జెర్రిపోతుల రాములుగౌడ్, హతీరాం, సైదిరెడ్డి, వీరకోటిరెడ్డి, గౌరు శ్రీనివాస్, యాదగిరి, సత్యనారాయణ ఉన్నారు.

పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

డిండి, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికులపెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట శుక్రవారం పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాలలో కార్మికుల పెండింగ్ వేతనాలు జమచేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని పంచాయతీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు మూడు నెలల నుంచి పది నెలల వరకు పెండింగ్‌లో వేతనాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ శివనందంకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బూషిపాక లింగమయ్య, రమావత్ జవహర్‌లాల్, లాబాను, దావిద్, బుచ్చయ్య, లక్ష్మయ్య, పర్వతాలు, లింగమ్మ, శాంతినాయక్, అంజయ్య, సుజాత పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న పారిశుధ్య కార్మికులు

ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవం



పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని గాంధీపార్కు ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో బాలునాయక్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులదేనన్నారు. కార్యక్రమంలో హెచ్ కురువా, ఉపాధ్యాయులు కిరణ్, నిర్మల, చంద్రమ్మ, రాంరెడ్డి, ఎలీషా, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల బహూకరణ

హాలియా,ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతగూడెం గ్రామ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకొని వెళ్తున్న విద్యార్థులు రెండు కంప్యూటర్లను శుక్రవారం బహూకరించారు. ఈసందర్భంగా హెచ్ఎం అబ్బిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ రూ 40వేల విలువ చేసే కంప్యూటర్లను అందించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఆస్తుల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలని విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, ఉపాధ్యాయులు ఎం.డి.పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, ఉమాదేవి, ఎండి.మోహియుద్దీన్, సుజాత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సీడీపీవో

వేములపల్లి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడి కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో చంద్రకళ అన్నారు. మండలంలోని రావుల పెంట, సల్కునూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అన్నప్రాసనం, సీమంతాల వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భందాల్చిన నాటి నుంచే మహిళలు సమతుల్య పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల పండంటి బిడ్డకు జన్మనివ్వవచ్చన్నారు. బాలింత తమ శిశువుకు పాలతోపాటు అన్నప్రాసన జరిగిన నాటి నుంచి అనుబంధ అదనపు ఆహారాన్ని రెండేళ్ల వరకు కొనసాగించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రజిని, టీచర్లు శారదా, జయశీల, జ్యోతి, ఆయాలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో వెంకట్‌రెడ్డి,

దామరచర్ల, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీఈవో పోలు వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్ నాగునాయక్, వెంకన్నయాదవ్, నర్సింహారెడ్డి, సదానందం, మధు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



కొండమల్లేపల్లి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఇంద్రపురం కాలనీలో మార్చి 31న లోవోల్టేజి సమస్యపై ఆంధ్రజ్యోతి ప్రచురితమైన కథనా నికి అధికారులు స్పందించారు. శుక్రవారం లోవోల్టేజి సమస్య పరిష్కారానికి కొత్త వి ద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. సమస్య వెలికి తీసి పరిష్కారానికి కృషి చేసిన ఆంధ్రజ్యోతి దినపత్రికకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.